19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 23 నవంబరు 2025
పేజీలు 8

# స్వశక్తితో ఎదగాలన్నదే కూటమి లక్ష్యం

**మహిళల ఆర్థికోన్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు**

**డ్వాక్రా మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**



కొండేపి, మేజర్‌న్యూస్: మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొండపిలో డిఆర్‌డిఏ వెలుగు ఆధ్వర్యంలో మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీలో మంత్రి డాక్టర్ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపి, జరుగుమల్లి, మర్రిపూడి మండలాలకు చెందిన మహిళలకు రూ. 24 కోట్ల 15 లక్షల విలువైన చెక్కులు, రుణ యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు రుణాలు, స్వయం ఉపాధి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళల సొమ్ము దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాం. మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. మహిళల

మిగతా 6లో

## మెప్మా అవినీతిలో

# బ్యాంకర్లపై ఎన్నో అనుమానాలు?!

**నకిలీ డ్వాక్రా గ్రూపులకు కోట్లలో రుణాలిచ్చినట్లు గుర్తింపు**

**బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా ఎలా ఉన్నారనే సందేహాలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు నగర పరధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో అవినీతి వ్యవహారం సాధారణ ప్రజల్లో సైతం పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. బోగస్ గ్రూపులు సృష్టించి కొంతమంది కోట్ల రూపాయాలు దిగమింగారు. ఇది వాస్తవమేనని మెప్మా అధికారులు కూడా అంగీకరించారు. అవినీతికి పాల్పడిన సొమ్మంతా బ్యాంకుల ద్వారానే అవినీతిపరుల అకౌంట్లకు చేరింది. ఒకటి, రెండు కాదు వందల కొలది నకిలీ గ్రూపులకు ఒంగోలు పరిధిలోని వివిధ బ్యాంకులు రుణాలిచ్చాయి. ఇంత పెద్ద మొత్తంలో బోగస్ గ్రూపులకు బ్యాంకర్లు ఎలా రుణాలు ఇచ్చారు.. అసలు ఈ మొత్తం అవినీతి వ్యవహారంలో బ్యాంకర్ల పాత్ర ఎంత మేర ఉందనే కోణంలో కూడా విచారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

**సామాన్యులకైతే చుక్కలే!**




ఎవరైనా పేదవారు, మధ్య తరగతి ప్రజలు బ్యాంకులకు వెళ్లి ఏదైనా వ్యాపారం చేసుకుంటాం బ్యాంకు లోను ఇవ్వండంటే వారికి చుక్కలు చూపిస్తారు. లోను మంజూరు కావాలంటే ఏదైనా తాకట్టు పెట్టాలని కచ్చితంగా చెబుతారు. తమ దగ్గర ఎలాంటి ఆస్తులు లేవు. నమ్మి లోను ఇస్తే వ్యాపారం

మిగతా 6లో




# యువత భవిష్యత్తుకు బంగారు బాటలు

**మార్టూరులో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన**

**సమర్థవంతమైన నేత సీఎం చంద్రబాబు: ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్రలో యువతకు అద్భుత భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం బంగారు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్టూరు

మిగతా 6లో






# డ్రగ్స్, ఆల్కాహాలు తాగడం ప్రాణాలకు ముప్పు



నగరం, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేర్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ముప్పు వాటిల్లుతు ందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మద్యంపై ప్రతి స్పందనాత్మక విద్యపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్, ఆల్కాహాలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, వాటివల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణాలాంటి సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 9490455599లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు మా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విజయలక్ష్మి, విఆర్ఓ పోతురాజు, పంచాయితీ కార్యదర్శి విజయశ్రీ, సచివాలయ, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆడవులదీవి గ్రామంలో రూ 26 లక్షల వ్యయంతో గ్రామంలో డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శనివారం నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు రహదారులు నీట మునుగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు శివప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సొంఠి శ్రీనివా సరావు,(వైయస్సార్ శ్రీను), టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ సొంఠి శ్రీని వాసరావు, ఎంపీటీసీ సభ్యులు మోకారాజేష్ ఖన్నా, రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, కూచిపూడి మోహన్ రావు, మోర్లరాంప్రసాద్, కార్యదర్శి షేక్ సిరాదిద్దీన్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం: శివ ప్రసాద్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ తెలియజేశారు. ఈమెకు మండలంలోని ప్రజ్ఞ గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలజీవన్ పథకం ద్వారా రూ 5 కోట్ల వ్యయంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం కు శివప్రసాద్ శనివారం నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి త్రాగునీరు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఈ పథకంతో గ్రామ ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, నీటి సంఘ అధ్యక్షులు రాగం కళ్యాణ్, మోర్ల శ్రీనివాసరావు, నల్లపాటి ఎల్లయ్య, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఉపాధి పనులను గుర్తించాలి: ఎంపిడివో

వేమూరు,మేజర్ న్యూస్:ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు ముందుగానే ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు అందులో భాగంగా చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి గ్రామసభ తీర్మానం చేయాలని వివరించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది గుర్తించిన పనుల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచి సజ్జ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, ఎనర్జీ ఎస్ ఏపీవో సత్య కిషోర్, పంచాయితీ జేఏ గౌతం,తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సు ప్రారంభం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ఏ బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ రేపల్లెలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభించబడినట్లు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి ఎం. మాధవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి. రవిచంద్ర కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుకు ఇంటర్మీడియట్ ఆ పైన చదివిన 18 నుండి 35సంవత్సరాలు వయస్సు గల యువతి, యువకులు అర్హులు అని సోమవారం నుండి శిక్షణా తరగతులు ప్రారంభించబడును అని తెలియ చేశారు.మరిన్ని వివరాలకు ఆసక్తిగల అభ్యర్థులు రేపల్లె కోఆర్డినేటర్ సి. హెచ్. రవి కుమార్ ను 90323 84374 ఫోన్ నంబర్‌లో సంప్రదించవలసిందిగా తెలియచేసారు.

## బేతపూడిలో క్లీన్ అండ్ గ్రీన్




రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాలలో పరిశుభ్రత పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో భాగంగానే దత్తత గ్రామమైన బేతపూడి లోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామని ఎన్ఎస్-ఎస్ కార్యక్రమాధికారి డాక్టర్ ఎం. దాసు తెలిపారు. శనివారం బేతపూడి పంచాయతీలో శ్రీ ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి ఆయన మాట్లాడు తూ ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందు తోంది అని తెలిపారు. వచ్చే రోజుల్లో ఆరోగ్య శిక్షణ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడిం చారు. శ్రీ ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నిర్వహిస్తున్న ఎన్ఎస్-ఎస్ 7 రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా ప్రారంభమైంది. మొదటి రోజు కార్యక్రమంగా బేతపూడి దత్త గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు నిర్వహించారని తెలిపారు. శిబిరంలో భాగంగా విద్యార్థులు పాఠశాల పరిసరాల శుభ్రత, చెత్త నిర్వర్తనం, చెట్ల నాటకం వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు స్థానికులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీలు దోహదం



వేమూరు, మేజర్‌న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శనివారం చావలి-5వ అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ అమృతవాణి మాట్లాడుతూ ప్రతినెలా 4వ,శనివారం అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరిస్తామన్నారు.పిల్లల యొక్క శారీరిక,మానసిక అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని మూడు సంవత్సరముల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను తల్లులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తు న్నామన్నారు.తల్లులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.కార్యక్రమంలో పిల్లల ఎత్తులు,బరువులు తీసి ఏ వయస్సుకు ఎంత బరువు,ఎత్తు ఉండాలో తల్లులకు వివరించారు.పిల్లలు అంకెలతో ఆటలు, అభినయ గేయాలను ఆలపించిన విధానం తల్లులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, ఎం.పద్మ, బి.పద్మ,పద్మ శైలజ,పద్మజ తల్లులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక గ్రామసభ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని సచివాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపిఓ కోటేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పనులు గురించి వెల్లడించారు. మరణించిన లేదా వివాహం చేసుకున్న వారి పేర్లను ఉపాధి హామీ జాబ్ కార్డుల నుండి తొలగించడం జరిగిందని, కొత్తగా వివాహమైన వారు కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్నవారందరూ ఉపాధి పనులకు వెళ్లాలని, దీనివల్ల గ్రామాభివృద్ధి జరగడంతో పాటు, తమ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ గరిష్ట సంఖ్యలో పనిదినాలను పూర్తి చేసుకోవడం ద్వారా పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, బలరామిరెడ్డి, మస్తాన్ వలి, ఉపాధి హామీ టిఏ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పథకం సద్వినియోగం చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకంతో గ్రామా లలో వలసలను నివారించవచ్చని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క జాబితాను సవరించి, మరణించిన , అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించే విధంగాను అర్హులైన గ్రామస్తులకు పని పథకాన్ని కల్పించే విదంగాను నిర్ణయాలు తీసుకోవటం జరిగినట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, సెక్రటరీ షేక్ షాహినా, టీడీపీ ఇంచార్జి మునిపల్లె చిన్న, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, జనసేన శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.



## రూ.55 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం ఆర్ & బి రోడ్డు నుంచి పోలీస్ స్టేషన్ రోడ్డులోని ఎస్టీ కాలనీ వరకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.30 లక్షల వ్యయంకాగల సిసి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శంకుస్థాపన గావించారు. శనివారం నగరంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కాపులపాలెం నుంచి నగరం వరకు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ రాంకుమార్, ఎస్ఐ భార్గవ్, కూటమి నాయకులు ఇంకొల్లు మాణిక్యారావు, లుక్కా గుడారంకయ్య, పివి చింతారావు, ఉప్పాల చెన్నకేశవులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్ణమిట్టలో శనివారం ఘనంగా వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ శీతలాంబ (నాభిశిల) బొడ్డు రాయి, శ్రీ పోలేరమ్మ, నాంచారమ్మ, శ్రీ నాగదేవతా ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈనెల 22వ తేదీన శనివారం వేద పండితులు డి.సుబ్రహ్మణ్యం ఆచార్యులు, ఆధ్వర్యంలో 15మంది రుక్విత్వులచే అంకురారో పణ, పుణ్యహ వాచనం, మహాగణపతి, విగ్రహములు యాగశాల ప్రవేశం, ప్రాణప్రతిష్ట, మంగళ హారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 22న ప్రారంభమైన బొడ్డు రాయి తదితర దేవతల ప్రతిష్ట మహోత్సవ వేడుకలు 26వ తేదీ వరకు జరగనున్నవి. ప్రతిరోజు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈనెల 26వ తేదీ ఉదయం ఏడు గంటల 44 నిమిషములకు నుండి తొమ్మిది



గంటల 52నిమిషములు మధ్య గల తొమ్మిది గంటల 15నిమిషాలకు శ్రవణా నక్షత్రంలో భాగంగా బొడ్డురాయి, శ్రీ పోలేరమ్మ, నాంచారమ్మ, నాగదేవతల ప్రతిష్ట మహోత్సవ వేడుకలు జరగనున్నవి. ఈనెల 24వ తేదీ రాత్రి పేర్ణమిట్ట గ్రామంలో బొడ్డు రాయి విగ్రహానికి వైభవంగా గ్రామోత్సవం, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు జరగనున్నవి. పేర్నమిట్ట బొడ్డు రాయి కమిటీ ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం వేలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహించనున్నారు. పేర్ణమిట్టలో ఈ బొడ్డు రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఒక పండగ వాతావరణంలో జరుగు చున్నవి. పేర్ణమిట్ట కేంద్రానికి చెందిన మహిళలు, ప్రజలు ఇతర ప్రాంతాల నుండి ఈనెల 26వ తేదీన జరిగే బొడ్డురాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు వేలాది మంది తరలివస్తున్నారు. మొదటి రోజున ఈనెల 22వ తేదీ శనివారం ప్రారంభమైన బొడ్డు రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పేర్ణమిట్ట గ్రామానికి చెందిన పలువురు దంపతులు కూర్చున్నారు. గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ముగిసిన కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల ఎన్ఎస్ఎస్




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు తమ అభ్యసనలో భాగంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయసేవా పథకం కార్యక్రమం శనివారం ముగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అదేవిధంగా వ్యవసాయ రంగంలో రైతులకు మరింత అవగాహన కల్పించి పంటల తెగుళ్ల నివారణ అధిక దిగుబడి సాధనకు తీసుకోవలసిన మెళకువలు సూచించాలని విద్యార్థులు కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసి బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించి మంచిపేరు ప్రతిష్టలు పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థల పన్ను విధింపునకు సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘ పరిధిలోని ఖాళీ స్థలం యజమానులు మీ యొక్క ఖాళీ స్థలమునకు పురపాలక సంఘం చట్టం 1965 సెక్షన్ 87(4) విధించుకోవలసి ఉన్నదని, కావున పట్టణ పరిధిలోని ఖాళీ స్థలం యజమానులు మీయొక్క స్థలమునకు సంబంధించిన యాజమాన్యపు హక్కు పత్రములు సంబంధిత సచివాలయం సిబ్బందికి సమర్పించే కాళీ స్థలము పన్ను విధింపునకు సహకరించాలని, అట్లు పన్ను విధింపునకు సహకరించని ఖాళీ స్థలమునకు పురపాలక సంఘమునకు చెందినదిగా భావించి, పురపాలక సంఘం చట్టం 1965 నందలి నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.కొండారెడ్డి పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజాన్ని అనాగరిక స్థితిలోకి తీసుకువెళ్లే మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ముఖ్య కార్యకర్తల శిక్షణా తరగతులు స్థానిక ఎల్బీజీ భవన్‌లో శనివారం రెండవ రోజు జరిగిన క్లాసులో మాట్లాడుతూ సమాజాభివృద్ధికి, మహిళల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహి ళలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెంది మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోతున్నటువంటి పరిస్థితుల్లో మహిళలను సమాజాన్ని వెనక నెట్టే మనువాద భావజాలాన్ని ప్రజలపైన, మహిళలుపై రుద్దుతా ఉందని విమర్శించారు. వీటిని మహిళలు చైతన్యవంతంతో ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల, నాయకులు జి. ఆదిలక్ష్మి, కే లక్ష్మీ ప్రసన్న, ఎస్కే నాగూర్ బి, కే ధనలక్ష్మి బి.పద్మ కే.రాజేశ్వరి, పి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు పిఈటి శ్రావణి ఎంపిక



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ గేమ్స్ నిర్వహించబడినాయి. ఈ పోటీలలో వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన పిఈటి జరుబుల శ్రావణి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. వీరు త్వరలో జరగబోవు సివిల్ సర్వీసెస్ గేమ్స్ లో ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలుపుతూ ఈ సందర్భంగా శ్రావణికి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## కార్మిక చట్టాలు అమలు చేయాలని కార్మికుల ధర్నా




గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం లేబర్ కోర్స్ అమలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కార్మిక చట్టాల అమలు చేయాలని కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే లేబర్ కోర్లను రద్దు చేయాలని గిద్దలూరు మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ బి.నర్సింహులు, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎం.మురళి, డి.రంగయ్య, చంటయ్య, పాపయ్య, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

## దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలి

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్

ఒంగోలు,మేజర్‌న్యూస్: దండకారణ్యం ఉన్న ఖనిజ సంపదలను, భూగర్భ గణిజాలను విదేశీ సామ్రాజ్యవాద కంపెనీలకు కట్టబెట్టేందుకు, అందుకు అడ్డుగా ఉన్న ఆదివాసీలను, గిరిజనులను అత్యంత క్రూరంగా హింసించి చంపుతున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు పోరాటాలను ముమ్మరంచేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. శనివారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ముందు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రకాశం జిల్లా కార్యవర్గాలు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే. మాబు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్, జిల్లా కార్యదర్శి సి.యస్‌సాగర్, సిఎల్సి నాయకుడు వీరాంజనేయులు, సిపిఐ (ఎమ్ఎల్) రెడ్డి స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, పికే యం. జిల్లా కార్యదర్శి శ్రీను, ఏఐపీఎస్ఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడల్లో సత్తాచాటిన కంభం విద్యార్థులు



కంభం, మేజర్‌న్యూస్: శుక్రవారం ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీల్లో కంభం గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17 బాయ్స్ అథ్లెటిక్స్‌లో దూదేకుల ఖాదర్ బాషా 3 కి.మీ రన్నింగ్ విభాగంలో మొదటి స్థానం, కంచి శివ నగేష్ హ్యామర్ త్రో విభాగంలో ద్వితీయ స్థానం, మ్యాంద్ర గుత్తి మనోజ్ కుమార్ లాంగ్ జంప్ విభాగంలో తృతీయ స్థానం సాధించారు. విజేతలు ఈనెల 24, 25న వినుకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటున్న సందర్భంగా ఎంఈవో అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సిబ్బంది, వ్యాయమ ఉపాధ్యాయులు సంపంగి. సుబ్రమణ్యం, కదిరిపోగు విజయ్ కుమార్ విజేతలను అభినందించారు.

## స్వామిత్వ పథకంతో ప్రజలకు ఆస్తులపై చట్టబద్ధమైన హక్కులు

పంగులూరు, మేజర్‌న్యూస్: స్వామిత్వా పథకం ద్వారా గ్రామస్తులకు వారి ఆస్తులపై చట్టబద్ధమైన హక్కుల పత్రములు జారీ చేయడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. మండలం పరిధిలోని కశ్యాపురం గ్రామ పంచాయితీ నందు స్వామిత్వ పథకం సంబంధించి ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి , డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ , గ్రామ సర్పంచి దూళిపాళ్ల వెంకటరావు , పంచాయితీ కార్యదర్శి చెంచులక్ష్మి , సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధ్యాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు: కలెక్టర్

- వరిలో తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండాలి
- ఏ గ్రేడ్ వరి రకం రూ.2389
- సాధారణ రకం రూ.2369



సూర్య ప్రతినిధి బాపట్ల : జిల్లాలో రైతులు పండించిన వరి ధ్యానం ప్రభుత్వం కొనుగోలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం చెరుకుపల్లి మండలం,గుడువల్లి గ్రామం నందు రైతు సేవా కేంద్రం లోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతు పండించిన వరి ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవ్వరు కూడ ఆందోళన పడవలసి అవసరం లేదని రైతులకు చూచించారు.రైతులకు అవసరమైన అందరికి గోని సంచులు,టారపల్ పట్టాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు వరి ధాన్య మును బాగా ఎండిన తర్వాత నే మీ సమీపంలోని వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.వరి లో 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా రైతులు గుర్తించుకోవలన్నారు.ఏ గ్రేడ్ వరి రకం రూ. 2389, సాధారణ రకం రూ.2369 ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.జిల్లా లో 117 కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.గత సంవత్సరం లో జిల్లాలో 90 వేల క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందని,ఈ సంవత్సరం 2 లక్షల క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్: 1967, జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్: 77028 0680 4లి అందు బాటులో ఉంచామన్నారు. రైతులు ఈ విష యాలను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరాఫరాల శాఖ డి యం.శివ పార్వతి, డి ఎస్ ఓ.సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## మినీ అంగన్వాడీలను సాధారణ అంగన్వాడీ కేంద్రాలుగా మార్పు



సూర్య ప్రతినిధి బాపట్ల : మినీ అంగన్వాడి కేంద్రాలను సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మిళితంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. గర్భిణీలు, బాలింతలకు మరిన్ని సేవలు అందించే క్రమంలో మినీ అంగన్వాడీ కేంద్రాలను సాధారణ అంగన్వాడీ కేంద్రాలుగా మార్పు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తీసు కున్న నిర్ణయంతో ప్రీస్కూల్ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించడానికి వీలు కలుగుతుందని వివరించారు. ఆ మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 16 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిని అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామన్నారు. మినీ అంగన్వాడి కార్యకర్తలకు గౌరవ వేతనం రూ.ఏడు వేలు ఇస్తుండగా, మార్పు చేసిన తదుపరి రూ.11,500 లు గౌరవ వేతనంగా అందుకుంటారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి కేంద్రాలను మార్పులు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డి ఈ ఓ పురుషోత్తం, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం వలెనే సాధ్యమవుతుందని త్రిపురాంతకం మండలం సీనియర్ టిడిపి నేత మల్లెల అల్లూర రెడ్డి అన్నారు. శనివారం సూర్య ప్రతినిధితో అల్లూర రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎన్ని ఉన్నను తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ఎక్కడ రా ఎక్కడ రాజి పడలేదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రశంసలు పొందుతున్న ప్రభుత్వం కూటమిప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు త్రిపురాంతకం మండలంలో ప్రభుత్వ వైద్యశాల ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యుత్ సబ్ స్టేషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనలను పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అల్లూర రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ తోటి సన్నిహిత సంబంధాలు ఉండటంవల్ల రాష్ట్ర అభివృద్ధికి నారాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ఆలోచిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో కూడా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే విజయం సాధించి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఈ నెల 21వ తేదిన జరిగిన జిల్లా అథ్లెటిక్స్ ఎస్.జి.ఎఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని నవోదయ స్కూలు నందు నిర్వహించినటువంటి అట్లాటిక్స్‌లోని షాట్ పుట్ అండర్-17 బాలుర విభాగంలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 24, 25వ తేదీలలో పల్నాడు జిల్లాలోని వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి అద్లే టిక్స్ అండర్-17 షాట్ పుట్ బాలుర విభాగంలో పోటీలకు మా పాఠశాల విద్యార్థి జె.ధన్ రాజ్ నాయక్ పాల్గొనడం జరుగుతుంది. ఈ విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా పాఠశాల గ్రామము మండలానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.పెంటన్న, పిఈటి పి.తులసి నాయక్, ఎన్.బాలగురవయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిలు అభినందించారు.



## వివాహ వేడుకలో లలిత్‌సాగర్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు తాళ్లూరు మండలంలో జరిగిన వివాహ కార్యక్రమాలకు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. రాంపాడు గ్రామంలోని వట్టి కొండ మూర్తిగా నాగమ్మ దంపతులకు కుమార్తె శాంతి వివాహ కార్యక్రమానికి డాక్టర్ లలిత్ సాగర్ హాజరై వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాళ్లూరు మండలంలోని బెల్లం



కొండ వారి పాలెం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి డాక్టర్ లలిత సాగర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాలలో ముండ్లమూరు మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, నీటి సంఘం అధ్యక్షులు ముప్పాల కోటేశ్వరరావు టిడిపి నాయకులు కొండలరావు మెదరమెట్ల రమేష్ వీరపనేని నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక సదస్సులో రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లో మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'ఇన్వెస్ట్ మధ్యప్రదేశ్' పారిశ్రామిక సదస్సులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పాల్గొని దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. ఫార్మా, బయోటెక్ రంగాలపై ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశంలో బిడిఎం ఏఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడుల అవకాశాల గురించి చర్చించారు.

## జాతీయస్థాయి పోటీలకు శ్రావణి



వేటపాలెం మేజర్‌న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ గేమ్స్‌లో వేటపాలెం బాలికోన్నత పాఠశాల పీఈటీ జరుబుల శ్రావణి ప్రతిభాపాటవాలు ప్రదర్శించారు. కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో అద్భుత ప్రతిభ చూపిన శ్రావణి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు. త్వరలో జరగనున్న జాతీయ సివిల్ సర్వీసెస్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆమె పోటీపడనున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రావణిని అభినందించారు.



## కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని బెస్తపాలెంలో శనివారం ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లి నూతన బ్రాంచ్ ను శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన బ్యాంక్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులుఅరవింద్ బాబు, ఏపీ టూరిజం చైర్మన్ నుకసాని బాలాజీ, గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బి శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ బసవి రెడ్డి, ఒంగోల్ బుడా చైర్మన్ షేక్ రియాజ్, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆల అనిల్ కుమార్, కౌన్సిలర్ మామిడాల రాములు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో మిలిటరీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భువన్స్ మిలిటరీ రెస్టారెంట్ ను శనివారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, ఏపీ టూరిజం చైర్మన్ నుకసాని బాలాజీ, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖి ఆలయానికి ఎమ్మెల్యే వేగేశన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్:శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి బాపట్లశాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ విచ్చేసి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న శ్రీ అమ్మవారి గ్రానైట్ పద్మ పీఠం తయారీగురించి, పంచలోహ సింహాల తయారీ గురించి ఈవో ని అడిగి తెలుసుకున్నారు. తన డొనేషన్ ద్వారా వేగేశన కుటుంబము క్రింద తన కుటుంబానికి ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చేయబోవు గ్రానైట్ పద్మ పీఠం, పంచలోహ సింహాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించమని ఆ విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియపరిచారు. డోనార్ స్కీం కింద ఎమ్మెల్యే ఆలయానికి విరాళం ప్రకటించటం తో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కలకోట చక్రధర రెడ్డి, సహచర సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలి

## విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్, స్థానిక ఆపరేషన్ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో ఏర్పడుతున్న విద్యుత్ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్, స్థానిక ఆపరేషన్ అధికారులతో నియోజకవర్గంలో సుమారు 95 కోట్ల రూపాయలతో ఆర్డిఎస్ఎస్ పథకం క్రింద చేబడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరిత గతిన మరింత నాణ్యతతో నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు లేదా మరమ్మతులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి ఆలస్యం చేయకుండా మార్పులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరియు కాలనీలలో పాడైన స్తంభాలు, కేబుల్ వైర్ల మార్పిడికి వెంటనే అధిక ప్రాధాన్యాతనిచ్చి ప్రజలకు ప్రమాదాలు లేకుండా సురక్షిత విద్యుత్ అందించాలని ఆదేశించారు. రోడ్ల మధ్య అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విరిగిపోయిన స్తంభాలు, విద్యుత్ లైన్ల వల్ల ప్రమాద అవకాశాలు ఉన్న ప్రాంతాలు వంటి వాటిని అత్యవసరంగా తొలగించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిధిలో గలవి వెంటనే పరిష్కరించాలి. పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నతాధికారులకు నివేదించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యలను తీర్చాలన్నారు. అవసరం అయితే ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ ఉమా కాంత్, కన్స్ట్రక్షన్ ఈఈ నాగేశ్వరరావు, ఏడీఈ, ఏఈలు, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, హెచ్ఎమ్ పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జంషీర్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాల, బాలికలు వివిధ క్రీడాంశముల యందుకు (అండర్ - 17 కేటగిరీ) ఎస్.దావణ్య, యు.మౌర్య చంద్ర సిద్ధార్థ 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్' వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఎంపిక కార్యక్రమం ఈ నెల 21వ తేదీన నవోదయ స్కూల్ (బాయ్స్) ఒంగోలు నందు ఎస్.దావణ్య 200 మీ, పరుగు పందెంలో ప్రథమ స్థానం, 100మీ. హడిల్స్‌లి ద్వితీయ స్థానం కైవసం చేశారు. యు.మౌర్య చంద్ర సిద్ధార్థ హై జంప్ నందు ద్వితీయ శ్రేణిలో సత్తా చాటారు. ఎస్.జి.ఎఫ్ కమిటీ వారి పర్యవేక్షణలో ఎంపిక చేశారు. ఈ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నవంబర్ నెల 23, 24, 25 తేదీలలో పల్నాడు జిల్లా, వినుకొండ లయోలా హైస్కూల్ నందు జరుగుచున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్. రామా నాయక్, జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్.అనసూయ దేవి, షేక్.రహమత్, టి.వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె.శిరీష రాణి, షేక్ మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె.ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రామా దేవి, కె.ప్రసాద్ (ఆర్ట్), ఎం.అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది, బి. సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య, జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్ ఖాదర్ వలి తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు దావణ్య, సిద్ధార్థలను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ప్రజాదర్బార్‌కు 30 అర్జీలు

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్‌కు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని వివిధ వర్గాలకు సంబంధించి పలు సమస్యలపై ప్రజల నుండి 30 అర్జీలు దాఖలయ్యాయి. సంతనూతలపాడు నియోజవర్గ పరిధిలోని సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల నుండి ప్రజలు తమ తమ సమస్యలపై స్వయంగా ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్‌కు వివరించి అర్జీలను అందజేశారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు తదితర వాటికి అధికంగా అర్జీలు ప్రజల నుండి వచ్చాయి. కొన్ని అర్జీలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వయంగా పరిష్కరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సత్వరమే సమస్యలను పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈమేరకు బాధితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, టిడిపి తదితర కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ జలాశయంలో మీనోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయంలో శనివారం జరిగిన మీనోత్సవం కార్యక్రమానికి సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆరు లక్షల చేప పిల్లలను గుండ్లకమ్మ జలాశయంలో వదిలారు. ఈ కార్యక్రమంలో ఏపీ పొగాకు పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ మండల జయంతి బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వర రావు, జలాశయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు మత్స్యకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

- మెప్మా కార్యాలయం వద్ద పలువురు ఆర్పీలు నిరసన
- మెప్మా పీడీ, ఒంగోలు డిఎస్పీకి వినతి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: మెప్మా రిసోర్సు పర్సన్‌ల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొంతమంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారి మీద చర్యలు తీసుకోవాలని మెప్మా ఆర్పీల సంఘం, ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నగరానికి చెందిన పలువురు మెప్మా రిసోర్సు పర్సన్‌లు శనివారం మెప్మా కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మోతుకూరి రామ్ చౌదరి అనే వ్యక్తి ఆర్పీలను కించపరుస్తూ, ఆర్పీలకు మెప్మా ఉద్యోగులకు అక్రమ సంబంధాలు అంటగడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ట్రోల్ చేస్తున్నాడని, అతని మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మెప్మా ఆర్పీల ఆందోళనలకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళలకు అండగా ఉంటూ పనిచేస్తున్న రిసోర్సు పర్సన్‌ల మీద తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని సిఐటియు నాయకులు తెలిపారు. అసత్య ప్రచారాలు చేసే వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం వారు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీహరి, ఒంగోలు టౌన్ డిఎస్పీ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఆర్పీల నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి కల్పన, నాయకులు జి రమేష్, ఎస్‌డి హుస్సేన్, మెప్మా సిటి మిషన్ మేనేజర్ సంతోష్, కమ్యూనిటి ఆర్గనైజర్ ఫణికుమారిలు మద్దతు తెలిపారు. ఆర్పీల సంఘం నాయకులు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, రాహేళమ్మ, దేవయాని, నయోమి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.





# బండ్లమూడి మాదిగలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## మీడియాతో ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బండ్లమూడి మాదిగలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిందుతులను అరెస్ట్ కాకుండా కాపాడుతున్న వారు భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. దళిత మాదిగలకు వ్యతిరేకంగా కేసులను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వ పెద్దలను, పోలీస్, జిల్లా అధికారులను ఎండగట్టి బాధితులకు అండగా నిలబడాల్సిన పాలకులపై ఉందన్నారు. బాధిత దళిత మాదిగల రక్తం ఏరులై పారుతున్నా దళితులపైనే కౌంటర్ కేసు కట్టిన చీమకుర్తి సిఐపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, సస్పెండ్ చేయాలన్నారు. దళితుల పొలంలో పచ్చని పంటను పశువులతో మేపించిన వారిపై కేసు నమోదు చేయాలి. ఈనెల 25లోపు మాడిమాండ్స్‌ను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయకపోతే, భారత రాజ్యాంగ దినోత్సవం ఈనెల 26న రాజ్యాంగ ఫలాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతృత్వం మాకు అందలేదని, చట్టం అందరికి సమానం కాదని భావిస్తూ,వేలాది మందితో చలో ఒంగోలు, చలో ఒంగోలు నిర్వహించి, జిల్లాను అట్టడుకుంచే ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, ఎంఎస్‌పి బాపట్ల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసయ్య, నగర అధ్యక్షులు గుంటూరి ప్రభుదాస్‌మాదిగ, సీనియర్ నాయకులు క్రిస్టోఫర్, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి తిరువీధుల బాబు మాదిగ, నాయకులు కోటయ్య, కాంతారావు, చీమకుర్తి సాల్మన్, భాధితులు ఏసుదాసు, జాషువా పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండరు.. వైద్యం అందదు!!

## అత్యవసర పరిస్థితుల్లో ఆర్ఎంపిలపైనే భారం - పేదవాడు ప్రాణం గాలిలో దీపం

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి నియోజకవర్గం, బల్లికురవ మండలం గుంటుపల్లి పంచాయతీలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల, రెండు వైద్యశాలలకు చెందిన నలుగురు డాక్టర్లతో సహా 15 మంది సిబ్బంది ఆ హాస్పటల్లో ఉంటారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రం వైద్యం అందని దయనీయ పరిస్థితి మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొంది. శనివారం ఉదయం వైద్యశాలకు 20 మీటర్ల దూరంలో 70 ఏళ్ల వృద్ధుడు పురుగుమందు తాగాడు. ఇంటి పక్కనే వైద్యశాల కదా అక్కడికి వెళితే వృద్ధుడిని కాపాడుకోవచ్చు అన్న ఆశతో, అక్కడికి వెళితే అందుబాటులో వైద్యం చేసేవారే ఉండరాయే. వైద్యం కోసం చిలకలూరిపేట తరలిస్తుండగా మార్టూరు వెళ్లే సమయానికి వృద్ధుడు విగత జీవిగా మారాడు. స్థానిక వైద్యశాలలో సిబ్బంది అందుబాటులో ఉండి విపత్కర పరిస్థితుల్లో స్పందిస్తే ఓ ప్రాణాన్ని కాపాడే వారే.ప్రభుత్వ లెక్కలలో మాత్రం స్థానిక వైద్యశాలలో గుంటుపల్లికి చెందిన ఇరువురు వైద్యాధికారులు,కొప్పెరపాడు కు చెందిన ఇరువురు వైద్యాధికారులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, వారి కింద మరో నలుగురు సహాయకులు, మిగిలిన







మొత్తం సిబ్బంది 15 మంది వరకు ఉండాలి. వీరిలో ఒకరు ఇటీవల మృతి చెందినట్లు తెలిసింది. మిగిలిన వారు 14 మంది మాత్రం ప్రభుత్వ రికార్డులు ప్రకారం సంఖ్య ఉంది. 24 గంటలు వైద్య సేవలో అందించాల్సిన ఈ ప్రభుత్వ దావాఖానాలో అత్యవసర సమయాలలో ఒక్కరు కూడా అందుబాటులో ఉండరంటే అతిశయోక్తి కాదు. శనివారం ఉదయం జరిగింది కూడా అదే. పురుగుమందు తాగిన వృద్ధుడికి సరైన సమయంలో వైద్యం అంది ఉంటే బ్రతికేవాడంటూ గుంటుపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యం కోసం వైద్యశాలకు వస్తే 108 అంబులెన్స్ వైపు చేతులు చూపిస్తారంటూ రోగులు ఆరోపిస్తున్నారు.ఓవైపు ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కోట్లాది రూపాయల వ్యయం చేస్తూ నూతన భవనాలు నిర్మాణం చేపట్టడంతో పాటు, సిబ్బంది కొరత లేకుండా ప్రతి ఒక్క చర్యలు తీసుకుంటుంటే, వైద్య సేవలో అవసరమైన విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరు అందుబాటులో లేకపోతున్న కారణంగా పేదవాడికి అందని ద్రాక్షగా ప్రభుత్వ దవాఖాన వైద్యం మిగిలిపోతుంది. బాధ్యత మరిచి వ్యవహరిస్తున్న స్థానిక వైద్యశాల సిబ్బంది పనితీరు పట్ల జిల్లా కలెక్టర్‌కు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు బల్లికురవ క్లస్టర్ ఇంచార్జ్ గోవిందరావు విలేకరులకు తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

## కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన డిఆర్వో ఓబులేసు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా పలువురు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక దరఖాస్తుదారులకు స్వయంగా ఫోన్ చేసి సమస్య పరిష్కార విధానంను తెలుసుకోవడం జరిగింది. సమస్య పరిష్కారంలో సంతృప్తి చెందారా.. లేదా.. అన్న విషయాన్నీ తెలుసుకోవడంతో పాటు సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి ఏ విధంగా సమస్యను పరిష్కరించారన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక



ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత ధరకాస్తుదారులు సంతృప్తి చెందారా లేదా అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగానే దరఖాస్తు దారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు, వారి స్పందనను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా అవినీతిలో బ్యాంకర్లపై ఎన్నో అనుమానాలు?!

**మొదటి పేజీ తరువాయి** చేసుకొని తిరిగి లోను రుణం చెల్లిస్తామని ఎవరైనా చెబితే వారిని రోజుల కొద్దీ బ్యాంకుల చుట్టూ తిప్పుకొని చివరికి మేం లోను ఇవ్వలేమని తేల్చి చెప్పి పంపిస్తారు. ఈక్రమంలో లోను ఇవ్వడానికి బ్యాంకు అధికారులకు ఉన్న నిబంధనలను చాంతాడు అంత లిస్టు చదివి వినిపిస్తారు. మరి మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాలలో బోగస్ గ్రూపులకు ఎలాంటి విచారణ లేకుండా కోట్లాది రూపాయలు బ్యాంకర్లు ఎలా మంజూరు చేశారు అనేది అంతుచిక్కని వ్యవహారంగా మారింది.

**47 బోగస్ గ్రూపులకు రుణాలు**

'ఒంగోలు నగర పరిధిలోని బ్యాంకులు ఏఏ బ్యాంకులు, ఏఏ బ్రాంచ్‌ల పరిధిలో ఏఏ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రుణాలు మంజూరు చేశారు.. అందులో మీరు గుర్తించిన బోగస్ గ్రూపులు ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వండి' అని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇటీవల నగరంలోని అన్నీ బ్యాంకుల ప్రధాన బ్రాంచ్‌లకు నోటీసులు పంపారు. దీంతో కొన్ని బ్యాంకులు వారి పరిధిలో రుణాలు ఇచ్చిన గ్రూపుల వివరాలను బయటకు తీస్తున్నారు. మరికొన్ని బ్యాంకులు సమాచారం ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారని సమాచారం. ఈక్రమంలో ఒంగోలు నగరంలోని కర్నూలు రోడ్డు ప్లైఓవర్ సమీపంలో ఉన్న ఒక పెద్ద జాతీయ బ్యాంకు మెయిన్ బ్రాంచి నుంచి 47 బోగస్ గ్రపులకు రుణాలు ఇచ్చినట్లు ఆబ్యాంకు అధికారులు మెప్మా అధికారులకు సమాచారం పంపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఒక జాతీయ బ్యాంకు మెయిన్ బ్రాంచిలోనే ఇన్ని బోగస్ గ్రూపులకు రుణాలు ఇస్తే ఇక మిగిలిన బ్యాంకులు, వాటి బ్రాంచ్‌ల పరిధిలో ఎన్ని బోగస్ గ్రూపులకు రుణాలు ఇచ్చారన్నది లోతుగా విచారిస్తే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. కొంత మంది కొన్ని నకిలీ గ్రూపులను సృష్టించి ఆగ్రూపుల ద్వారా వివిధ బ్యాంకుల బ్రాంచిల్లో రుణాలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే నకిలీ గ్రూపునకు పేరు మార్పు చేసి వివిధ బ్యాంకుల్లో రుణాలకు దరఖాస్తు చేస్తే బ్యాంకర్లు చూసుకోకుండా గుడ్డిగా ఓకే చేశారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నిబంధనలు ఎందుకు పాటించలేదో..**

ఒక గ్రూపు ఏర్పాటు అయిన తరువాత వారు బ్యాంకు నుంచి లోను తీసుకోవాలంటే ఆ గ్రూపునకు ఇంచార్జిగా ఉన్న రిసోర్సు పర్సన్, కమ్యూనిటి ఆర్గనైజర్, సిటి మిషన్ మేనేజర్ అనుమతి తప్పనిసరి. రూ.10 లక్షలలోపు బ్యాంకుల నుంచి మంజూరు అయ్యే రుణాలన్నీ వీరి పరిధిలోనే జరుగుతుంటాయి. ఈక్రమంలో బ్యాంకర్లు గ్రూపులోని సభ్యులు, వారి పూర్తి వివరాలు, ఆధార్, పాన్ కార్డులు, గ్రూపులో ఉన్న తీర్మానాలు అన్నీ పరిశీలించుకొని బ్యాంకులు రుణాలు ఇస్తాయి. ఈసందర్భంలోనే ఏదైనా గ్రూపుకు లోను మంజూరే చేసే ముందు గ్రూపులోని సభ్యులందరినీ బ్యాంకుకు పిలిచి గ్రూపు ఫోటో తీసుకుంటారు. సంఘంలో సభ్యులంతా బ్యాంకుకు వచ్చారా... లేదా.. అని సరి చూసుకుంటారు. అవసరమైతే క్షేత్ర స్థాయికి వెళ్లి విచారించుకుంటారు. అన్నీ సక్రమంగా ఉంటేనే బ్యాంకు నిబంధనల ప్రకారం వారికి లోన్లు మంజూరు చేస్తారు. ఒరిజినల్ ఎస్‌హెచ్‌జి గ్రూపుకు రుణాలు ఇచ్చే క్రమంలోనే ఒకటికి, రెండుసార్లు అన్నీ విషయాలు నిర్ధారించుకున్న తరువాతే బ్యాంకు రుణాలు ఎస్‌హెచ్‌జి గ్రూపులలోని సభ్యుల అకౌంట్లకు చేరుతాయి. మరి నకిలీ గ్రూపులకు రుణాలు మంజూరు విషయంలో బ్యాంకర్లు ఏ నిబంధనలు పాటించారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు నిబంధనలే పాటించలేదా.. అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బ్యాంకు అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారా.. అని సామాన్యులు సైతం ప్రశ్నించే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. మెప్మా అవినీతిలో రిసోర్సు పర్సన్‌లు, కమ్యూనిటి ఆర్గనైజర్లు ఇతర మెప్మా అధికారుల అవినీతితోపాటు బ్యాంకు ఉద్యోగుల అవినీతి పాత్ర ఏ మేరకు ఉందో అనే చర్చ ప్రజల్లో పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈవిషయాలపై బ్యాంకుల ఉన్నతాధికారులు స్పందిస్తే మరిన్నీ విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.





# స్త్రీ స్వశక్తితో ఎదగాలన్నదే కూటమి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తోందని, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడికి మహిళలకు ఈ ఆటోలు అందజేసినట్టు తెలిపారు. మహిళల కోసం దీపం, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి సూపర్‌సిక్స్ అన్ని హామీలు అమలు చేస్తున్నామని, రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి స్వామి అన్నారు.





# యువత భవిష్యత్తుకు బంగారు బాటలు

**మొదటి పేజీ తరువాయి** పట్టణంలోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ఉత్సాహభరితంగా సాగింది. పలు జిల్లాల నుంచి వేలాదిగా వచ్చిన విద్యార్థులు, అభ్యర్థులు కార్పొరేట్ కంపెనీల నియామక ప్రక్రియల్లో పాల్గొంటూ కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో యువత పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవకాశాలు నిలిచిపోయి, ప్రైవేట్ ఉద్యోగాలు రాక ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో యువతకు స్వర్ణయుగం ప్రారంభమైందని చెప్పారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అలాగే యువతను ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగం రాకపోతే నిరాశపడవద్దని, మీ వద్ద ఉన్న నైపుణ్యాలను పెంచుకొని అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతి యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని తెలిపారు. పర్చూరు నియోజకవర్గం రాజధానికి సమీపంలో ఉండటం వల్ల భవిష్యత్తులో పరిశ్రమలు, ఐటీ విభాగాలు పెద్దఎత్తున అభివృద్ధి చెందనున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విద్య, పరిశ్రమలు, ఉద్యోగాలు అన్నీ మన పరిసర ప్రాంతాల్లోనే విస్తరించనున్నాయని పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాక్షించారు.

# మాట చెప్పాలంటే మైక్ లేదు.. వినాలంటే శబ్దం లేదు!

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో శనివారం నిర్వహించిన సమావేశం అనూహ్యంగా ఉద్రిక్తతతో ముగిసింది. మాట చెప్పడానికి మైక్ లేకపోవడం చెప్పిన మాట వినడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడం రైతులను తీవ్ర అసహనానికి గురిచేసింది. ఒక్కొక్కరు తమ సమస్యలు వివరించడానికి లేచినా శబ్దం ముందరి వరుసలకే పరిమితమైపోయింది. దాంతో మేము మాట్లాడుతున్న మాట ఎవరికీ వినపడడంలేదు ఈ పరిస్థితుల్లో సమస్యలు ఎలా చెప్పాలి అంటూ రైతులు ఆగ్రహావేశంతో నిలదీశారు. అధికారులు నీరు పంపిణీపై స్పష్టమైన వివరాలు ఇవ్వకపోవడం రైతులను మరింత ఆగ్రహానికి గురిచేసింది. ఏ సమస్యకు ఏ సమాధానం ఇవ్వకుండా సమావేశం



నిర్వహణలో కనబరిచిన నిర్లక్ష్యం వలన వాదోపవాదాలు చెలరేగాయి. కొంతసేపు రైతుల మధ్యే ఘర్షణాత్మక వాతావరణం నెలకొంది. సీజన్ సమీపిస్తోంది మా పంట భవిష్యత్తు నీటిపైనే ఆధారపడి ఉంది. కానీ మాట్లాడే పరిస్థితులు కూడా కల్పించకపోవడం ఏంటి అని రైతులు మండిపడ్డారు. సమావేశం ముగింపు సమయంలో అధికారులు సమస్యలను పైస్థాయికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినప్పటికీ సమావేశంలోని గందరగోళం మైక్ లేకపోవడం స్పష్టత లేకపోవడం రైతుల్లో తీవ్ర అసంతృప్తిని రేపింది. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండలం మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటే శ్వర్లు, మండల అధ్యక్షుడు బొల్లా నరసింహా రావు, టిడిపి భిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఇరిగేషన్ డిఈ విజయభాస్కర్ రెడ్డి, ఏఈ ప్రసాద్ రావు, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొం డయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు, కమ్మ ప్రసాద్, ఏలూరి నరసింహారావు, అల్లు వెంకటేష్, రిజర్వాయర్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ ఆనుములపేటకు చెందిన బొడ్డు మోహనరావు ఇటీవల సర్వీస్ వైర్ తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని భార్య బొడ్డు మాధవికి ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చెక్కు, తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి నుంచి అదనంగా రూ.5 లక్షల చెక్కును అందజేశారు. మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైనా ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాలకొండయ్య హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి బీసీ అధ్యక్షుడు వెంగిళ భరత్ బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ కూటమి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## అండర్ 17 బాలబాలికల ఫెన్సింగ్ టోర్నమెంట్ ఎంపికైన విద్యార్థులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 24 25 26 తేదీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమ సఖినేటిపల్లి మండలంలో జాన సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ పాఠశాల హాలో 69వ ఆంధ్రప్రదేశ్ జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 17 పాల బాలికల ఫెన్సింగ్ టోర్నమెంట్ కు బాపట్ల విద్యా ర్థులు తేజ మణికంఠ కె విషిత ఎస్ కిరణేశ్వర్ రెడ్డి ఏం తింగ్ టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని ఈ టోర్నమెంట్లో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపిక కాబడతారని కోచ్ శనివారం ఆర్ నాగ చిరంజీవి తెలిపారు. విద్యార్థులను డిఎస్‌డిఓ శ్రీనివాసరావు అభినందించారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు



అద్దంకి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటన మండలంలోని శాంతినగర్ వద్ద నామ్ రహదారిపై శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల అందించిన సమాచారం మేరకు మండలంలోని మోదేపల్లికి చెందిన నరసయ్య(58) ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయంగా పనిచేస్తున్నారు. వెంపరాల గ్రామానికి చెందిన శ్రీనివాసరావు(58) ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని అద్దంకిలో నివాసం ఉంటున్నాడు. వీరిద్దరూ మంచి స్నేహితులు కావడంతో శనివారం ఉదయం అద్దంకి నుంచి ద్విచక్ర వాహనంపై వెంపరాలలోని బంధువుల ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం భోజనం అనంతరం ఇరువురు ద్విచక్ర వాహనంపై అద్దంకి వస్తూ మార్గమధ్యంలో నామ్ రహదారిపై మలుపు తిరిగే సమయంలో వెనుక నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నరసయ్య సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. శ్రీనివాసరావు తీవ్ర గాయాలు కాగా ప్రవేట్ వాహనంలో అద్దంకి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్య నిమిత్తం ఒంగోలు తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. ఆ మేరకు రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. ఇరువురి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరాజు తెలిపారు.



## సైబర్ నేరాలపై అవగాహన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు నివేదిత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైబర్ నేరాల నివారణ, డిజిటల్ అరెస్ట్ మోసాలు, గృహహింస చట్టం, డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనింగ్ ఎస్సై అనూష ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందించిన 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ క్యాంపును ప్రారంభించిన ఎంఈఓ

దర్శి, మేజర్‌న్యూస్: చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ హ్యాండ్ బాల్ అండర్ 14 బాలుర క్యాంపును వారం రోజుల పాటు నిర్వహించుచున్నారు. ఈ క్యాంపును ఎంఈఓ రమాదేవి శనివారం ప్రారంభించారు. ఈమె మా ట్లాడుతూ మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసే విధంగా ఈ క్యాంప్‌ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురుప్రసాద్, పిడి వి.ఆంజనేయులు విద్యా కమిటీ చైర్మన్ పి.బాలనరసిం హులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్‌లో దీక్షారంభ శుభ్రత

బాపట్ల, మేజర్‌న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బాపట్లకు చెందిన బి.టెక్ ఫుడ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం (ఫ్రెషర్స్) విద్యార్థులు శనివారం దీక్షారంభ కార్యక్రమం సందర్భంగా సూర్యలంక బీచ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (NSS) ఆధ్వ ర్యంలో బీచ్ శుభ్రత కార్యక్రమాన్ని



నిర్వహిం చారవిద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డా. ఈ. గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలిపారు. బీచ్‌లో ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరిపారేసి శుభ్రతపై ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డా. ఈ. గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం.ఎల్. లావణ్య, టీచింగ్ అసిస్టెంట్ డా. వై. దిలీప్‌సేన్, టీచింగ్ అసోసియేట్ సమన్వయం చేశారు. అధ్యాపకులు విద్యార్థులతో కలిసి బీచ్ శుభ్రతలో చురుకుగా పాల్గొన్నారు.




## ప్రత్యేక గ్రామ సభలలో ఉపాధి హామీ చర్చ

కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో సానికొమ్ము. సత్యం ఆధ్వర్యంలో ఉపాధి హామీ గ్రామ సభలను శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామ సభలకు ఆయా గ్రామ పంచాయతీలు సర్పంచులు అధ్యక్షత వహించగా ఎంపీడీవో ఎస్ సత్యం, డెప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు, ఏపీఓ మహాలక్ష్మి లు గ్రామ సభలో పాల్గొని పర్యవేక్షించడం జరిగింది. సమావేశం నందు కొత్తగా జాబ్ కార్డు కొరకు అప్లయ్ చేసుకొనుట, అదేవిధంగా రద్దు చేయబడిన జాబ్ కార్డు వారిలో అర్హులు అయిన వారికి పునరుద్ధరణ, 100 రోజుల పనుల కొరకు తగిన పనులను ఏర్పాటు మొదలగు వాటిని చర్చించడం జరిగినది. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కరేడు విద్యార్థి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అప్పాడి దిలీప్ అండర్-17 డిస్కస్ త్రోలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు పి.శ్రీని వాసులు శనివారం తెలిపారు. ఈ నెల 21న ప్రకాశం జిల్లా ఒంగోలు నవో దయ స్కూల్ నందు జరిగిన ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ అండర్-17 డిస్కస్ త్రోలో ఎంపికైనాడు. ఈ నెల 24, 25 తేదీల్లో వినుకొండ లయోలా కాలేజీలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన విద్యార్థికి ఉపాధ్యా యులు, పాఠశాల చైర్మన్ బాలేశ్వరరావు, తల్లిదండ్రులు అభినందించారు.

## లేబర్ కోడ్లు నిర్ణయాన్ని నిలిపివేయాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లు అమలు చేయా లని తీసుకున్న నిర్ణయాన్ని నిలిపివే యాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గెంటినపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయా నికి వ్యతిరేకంగా శనివారం టంగు టూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 నుండి నాలుగు లేబర్ కోట్లు తీసుకురావాలని చెప్పి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తుందని తెలిపారు. లేబర్ కోట్లు వెనక్కు తీసుకోవాలని చెప్పి సిఐటియు ఇతర కార్మిక సంఘాల ఐక పోరాటాల ద్వారా ఇప్పుడు వరకు అమలుకాకుండా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్లు తీసుకురావడం దుర్మార్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మోజెస్, పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## చెట్టును బైక్ ఢీకొని ఒకరి మృతి



దర్శి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురు గాయాలను సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండలంలోని అబ్బాయిపాలెంకు చెందిన ఈ.రత్నారెడ్డి, జి.చిన్న బంగారయ్, పి.వెంకటేశ్వర్లు ముగ్గురు కలిసి బైకుపై అబ్బాయి పాలెం నుండి దర్శికి వస్తున్న క్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ దగ్గర వచ్చే సరికి బైక్ అదుపు తప్పి బైకు చెట్టుని ఢీ కొట్టింది, వెంటనే 108 వాహనంలో దర్శి ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. ఈ ఘటనలో ఈ.రత్నారెడ్డి, అక్కడికక్కడే మృతి చెందాడు. జి.చిన్న బంగారయ్య, పి.వెంకటేశ్వర్లుకి స్వల్ప గాయాలయ్యాయి.





## పాడి పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట

**పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**పశువులు ఆరోగ్యంగానే ఉంటేనే సమృద్ధిగా పాడి**

**పశువుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత**

**90 శాతం సబ్సిడీతో పశువుల కోసం మినీ గోకులాలు నిర్మించాం**

**పశు వైద్య ఆరోగ్య శిబిరంలో మంత్రి స్వామి, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య**

కొండేపి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముప్పవరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య ఆరోగ్య శిబిరంలో మంత్రి డా.స్వామి, మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశుదాణా, మందులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. పశువులు ఆరోగ్యంగానే ఉంటేనే పాడి సమృద్ధిగా ఉంటుంది. పశువుల ఆరోగ్యానికీ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలోని అన్ని మండలాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పశువుల కోసం 90 శాతం సబ్సిడీతో మినీ గోకులాలు నిర్మించాం, పశువుల హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం. దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పాడి రైతులకు సబ్సిడీకి దాణా, పశుగ్రాసం, మినరల్ మిక్చర్ ఇస్తున్నాం, పాడి రైతులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు.





# 'స్వామిత్వ సర్వే'తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ప్రజలు మెచ్చేలా రాష్ట్రంలో సుపరిపాలన - సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం**

**మూలగుంటపాడులో స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభలోమంత్రి స్వామి, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : స్వమిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని మూల గుంటపాడులో ఏర్పాటు చేసిన స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పోరేషన్ ఛైర్మన్ డా. విజయకుమార్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే చేసి గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమం చేపట్టగా, ఇప్పటికి 4440 గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినంది స్తున్నట్లు తెలిపారు. సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ సర్వేలో భాగస్వాములు అయి సహకరించినందుకు గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవే రుస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పని చేస్తున్నదన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యజమానులకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. మాల కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయకుమార్ అధునాతన టెక్నాలజీ ఆధారంగా స్థిరాస్తులను వాటి హక్కుదారులతో ప్రభుత్వం మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## వరకట్న వేధింపులకు పాల్పడితే చర్యలు: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల: వర కట్నం కోసం వేధించినా, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, తెలిపారు. వరకట్న వేధిం పుల నిరోధక చట్టం అమలు తీరుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శని వారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. వరకట్న వేధింపులతో బాధితులైన వారికి తక్షణమే న్యాయం జరిగేలా అధికారులు పని చేయాలని చెప్పారు. వరకట్నంతో అమాయకుల జీవితాలు నాశనం అవుతుంటే అధికారులు మిన్నకుండరాదన్నారు. బాధ్యులను ఉపేక్షించరాదన్నారు. వివాహాల సమయంలో



బహు మతుల పేరుతో నగదు, ఆస్తి వంటివి ఇస్తే అవి నేరంగా పరిగణిం చాలన్నారు. చట్టంపై ప్రజలకు విస్తృతమైన ప్రచారం చేయాలని, అవగాహన కల్పించాలన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి, అధికారులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి జిల్లాలో గృహ నిర్మాణాల్లో పురోగతిపై శనివారం తూర్పునాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్‌తో పాటు కొండపి నియోజకవర్గ డిఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో సిరుల పంట

**250 ఎకరాల్లో సాగుకు సిద్ధమైన రైతులు**

**ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ**

**మార్టూరు ప్రాంతంలో ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలి**

**మెగా ప్లాంటేషన్‌లో ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: ఆయిల్ ఫామ్ సాగుతో ప్రతి రైతు ఇంట సిరుల పంట పండిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మార్టూరు మండలంలో పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం చుట్టారు. ఇసుక దర్శి కోనంకి గ్రామాల మధ్య ఆయిల్ ఫామ్ మొక్కలను ఎమ్మెల్యే ఏలూరి నాటారు. అనంతరం రైతులకు ఆయిల్‌ఫాం మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మార్టూరు ప్రాంతంలో ఆయిల్ ఫ్యాన్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. రైతులకు స్థిర ఆదాయయిపామాయిల్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి, సాగు ఖర్చులు తగ్గడానికి పామాయిల్ పంట ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఉచిత



మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌పై భారీ సబ్సిడీలు, కొనుగోలు హామీ వంటి ప్రయోజనాలు కల్పిస్తోందన్నారు. దీర్ఘకాలికంగా రైతులకు లాభం చేకూర్చే పంట ఇది. మార్టూరు మండల రైతులు ముందడుగు వేయడం అభినందనీయం" అన్నారు. అలాగే పామాయిల్ పంటకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉందని, నూనె దిగుమతులపై దేశం అధిక మొత్తంలో ఖర్చు చేస్తున్న నేపథ్యంలో స్థానిక ఉత్పత్తిని పెంచడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఖలీల్ మాట్లాడుతూ పామాయిల్ సాగులో రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం అత్యధికమన్నారు. ప్రతి రైతుకు ఉచితంగా నాణ్యమైన మొక్కలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి చక్రపాణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, తాసిల్దార్ ప్రశాంతి, అజంత సోయ లిమిటెడ్ మేనేజర్ భాష, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్, వ్యవసాయ అధికారి లావణ్య, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు నాయకులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో యాదవులకు సముచిత స్థానం

**కార్తీక వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, పట్టుదలకు నిదర్శనం యాదవ సోదరులు అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామ సమీపంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో గిద్దలూరు నియోజకవర్గ యాదవ సోదరులు నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆత్మీయసభలో పాల్గొన్నారు. గిద్దలూరు నియోజకవర్గ చరిత్రలో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పించిన ఘనత అశోక్‌రెడ్డిదేనని, నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటిసారిగా గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవిని యాదవులకు కేటాయించడం చాలా సంతోషమైన విషయమన్నారు. కార్తీక సమారాధన కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికతతో ఒక మాసం పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆత్మీయ బంధువులతో కలిసి జరుపుకునే పండుగ వాతావరణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి బడుగు బలహీనవర్గాలకు సంక్షేమం అందించటమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని, గ్రామాల్లో అభివృద్ధి చేయటం కూటమి ప్రభుత్వంతోనే



సాధ్యమన్నారు ఈ వేదిక పై మొంథా ఫైటర్‌గా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ బొర్రా శేఖర్ యాదవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడతా తిమ్మయ్య, గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ బోనేని రవణమ్మ, కంభం జడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోనేని వెంకటేశ్వర్లు, సర్పంచులు ఆవుల రాజగోపాల్, పసుపుల మల్లీశ్వరయ్య, గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీరు కొరత లేకుండా చూస్తాం: అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని మోర్లవారిపాలెం గ్రామంలో మంచినీటి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వేసవికాలంలో మంచి నీటి కొరత తలెత్తకుండా ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంక్ లేని గ్రామాలను ఎంపిక చేసి అక్కడ మంచినీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ మాట్లాడుతూ రెవెన్యూ





మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన సోదరులు శివప్రసాద్ సహకారంతో పంచాయితీలో సిసి రోడ్లు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీ అభివృద్ధికి వారు అందిస్తున్న కృషిని పంచాయతీ ప్రజలు నిత్యం గుర్తుంచుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు,ఆర్ డబ్ల్యు ఎస్ డి ఇ ఇ పంతాని రాంకుమార్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,ఏవో పియర్ డి ప్రసాద్, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: డా. శశికాంత్ సారంగం, ఆహార విశ్లేషకుడు, యఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ ఆహార టెస్టింగ్ ల్యాబ్,ముంబై మరియు డా. ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజ్, బాపట్ల పూర్వ విద్యార్థి, దీక్షారంభ్ కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సంభాషించారు. ఆయన తన అనుభవాలను, అవగాహనలను పంచుకుం టూ, ఆహార రంగంలో విజయవంతమైన వృత్తిని నిర్మించుకునేందుకు విద్యార్థిని, విద్యార్థులను ప్రేరేపించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంచి సమాధానాలు ఇచ్చి, వారిని ఈ ఆహార రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలు అన్నింటినీ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమానికి డా. ఎం. సర్దార్ బేగ్, అసోసియేట్ డీన్, డా.సి సిహెచ్. సోమేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డా. దిలీప్ సేన్, టీచింగ్ అసోసియేట్, విద్యార్థులు పాల్గొన్నారు.



## జబ్బర్‌కాలనీలో పల్లెనిద్ర

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని జబ్బర్ కాలనీలో పోలీసులు నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. స్థానిక ఎస్సై జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో మమేకమై గ్రామ భద్రతా చర్యలు, రాత్రిపూట పహారా విధులు, నేరాల నివారణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామాల్లో నేరాల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్య మని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలనీవాసులు పోలీసుల భద్రతా చర్యలను అభినందించి, పల్లె నిద్ర వంటి కార్యక్రమాలతో ప్రజా-పోలీసు అను బంధం మరింత బలపడుతోందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలతో నాయకత్వ లక్షణాలు

నగరం, మేజర్‌న్యూస్: ఎన్‌సీసీ క్యాడెట్లు రక్తదానం, స్వచ్ఛ భారత్, మొక్కలు పెంపకంలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనటంతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం కళాశాలలో నిర్వహించిన ఎన్‌సీసీ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణకు మారుపేరని, క్యాడెట్లకు రిజర్వేషన్ సౌకర్యం ఉన్నందున ఆయా రంగాల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. ఎన్‌సీసీలో




ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ర్యాంకులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాయుడురెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, అధ్యాపకులు పి. వెంకటనారాయణ, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.55 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.55 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. శనివారం నగరంలో జల జీవన్ మిషన్ ద్వారా 40 వేల లీటర్ల కెపాసిటీ గల మంచినీటి ట్యాంక్ నిర్మించనున్నారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ రాంకుమార్, ఎస్ఐ భార్గవ్, కూటమి నాయకులు ఇంకొల్లు మాణిక్యారావు, లుక్కా గుడారంకయ్య, పివి చింతారావు, ఉప్పాల చెన్నకేశవులు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ గర్ల్స్ హైస్కూలుకు వంద కుర్చీలు వితరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌కు వంద కుర్చీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆశిస్తూ ఈ కుర్చీలను అందజేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ బృందం అభ్యర్థన మేరకు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతర సహకారం అందిస్తామని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరోజినీ మాట్లాడుతూ హై స్కూల్ అభివృద్ధికి పట్టభద్రుల సంఘం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా శ్రీ సరస్వతీ దేవికి



పూజలు నిర్వహించి, అనంతరం కుర్చీలను పాఠశాల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఫౌండర్ మెంబర్స్ నున్నా శివప్రసాదరావు, చుండూరి మురళీకృష్ణ, గుడిమూటి శేఖర్ బాబు, శ్రీమన్నా రాయణ, శరత్ బాబు, ఉపాధ్యాయులు వేణు, సరళాదేవి, నీలిమ, శివ శంకర్, పోతురాజు, సేవక్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ తప్పనిసరి: ఎస్సై జనార్ధన్

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాలతో, చీరాల డీఎస్పీ సూచనల మేరకు వేటపాలెం పట్టణంలో రోడ్డు భద్రత చర్యలను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో ఎస్సై జనార్ధన్ నేతృత్వంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని ఎస్సై జనార్ధన్ సూచించారు. హెల్మెట్ వల్ల ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గుతుందని చెప్పారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వేటపాలెం గడియార స్తంభం సెంటర్ వద్ద వాహనాలను ఆపి, వాహనదారులు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం రోడ్డు నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు.



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ రంగనాథన్‌రెడ్డి

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: పట్టణంలోని సూర్యలంక రోడ్డు పారిశుద్ధ్య కార్మికులతో శనివారం క్రమం తప్పకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలను సూచించారు. వ్యాపార దుకాణాల నుండి సేకరించే కమర్షియల్ వ్యర్థాలను సమయానికి తీసుకువెళ్లేలా చర్యలు చేపట్టాలని సంబంధిత సెక్రటరీలకు ఫీల్డ్ సిబ్బందికి ఆదేశించారు వ్యాపార సంస్థలు ఏ రకమైన ఇబ్బందులు పడకుండా వారి సహకారంతో చెత్త సేకరణ దమ్ములు చేయాలని సూచించారు. వివేకానంద కాలనీ మున్సిపల్ పార్కును పరిశీలించి అభివృద్ధి భద్రతా వినియోగం విషయాలపై కాలనీ సొసైటీ సభ్యులతో నేరుగా చర్చించి పార్కును ప్రజలకు మరింత అనుకూలంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు త్వరలో చేపడుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆదేశాలతో పట్టణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ ఇతర పురపాలక సంఘానికి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తామని కమిషనర్ తెలిపారు.

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన: సిఐటియు

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: కార్మికుల మెడకు ఉరితాలుగా మారే లేబర్ కోడ్స్‌ను వెంటనే కేంద్రం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ మందు తాగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీవో కాపీలను తగలబెట్టారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లేబర్ కోట్స్ వల్ల కార్మికుల హక్కులు హరించబడతాయని పని గంటలు పెంపు కార్మికుల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. పగలే మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఉంటే రాత్రిపూట కూడా మహిళలతో పని చేయించాలని చట్టం చేయడం సరైనది కాదని మహిళలకు రాత్రి పూట పని ప్రదేశాల్లో భద్రత ఎవరు కల్పిస్తారని ప్రశ్నించారు. కార్మికులతో వ్యక్తి



చాకిరి చేయించేందుకు తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను కార్మిక వర్గం అంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు కార్యక్రమంలో సిఐటియు బాపట్ల నాయకులు కే శరత్ ఓ లక్ష్మణ్ ఏజీబీటెక్ కాలేజీ టైం స్కేల్ ఉద్యోగులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు శ్రీనివాస్ స్కూల్ స్లీపర్లు యూనియన్ నాయకులు నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల ప్రణాళికపై గ్రామసభలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి శనివారం మండలంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం ఉపాధి కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు ప్రజలు గ్రామాల్లో చేపట్టవలసిన అవసరమైన పనుల వివరాలను సూచించి ప్రణాళికలు తయారుచేసి ఉపాధి పథకం కింద గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుబ్బారావు, ఉపాధి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు: ఆర్డీఓ

బాపట్ల, మేజర్‌న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సాంకేతిక పరిజ్ఞానం కూడిన సభ్యులకు ధాన్యం కొనుగోలులో ఆర్డీవో గ్లోరియా శనివారం అవగాహన కల్పించారు. ఎటువంటి సాంకేతిక



పరమైన సమస్యలు రాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించే దిశగా కృషి చేయాలని బాపట్ల పట్టణంలోని బాపట్ల తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బాపట్ల ఆర్డిఓ గ్లోరియా డివిజన్ పరిధి సమావేశం నిర్వహించారు. తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మధ్యవర్తులు, దళారుల నుండి రైతులు మోసపోకుండా ప్రభుత్వం మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .విజయ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 23 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లక్ష్యంగా రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ పంట నమోదు ఆధారంగా ఒక్కో రైతుకు ఎకరానికి 24 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు ధాన్యాన్ని వాట్సాప్ నెంబర్ 7337359375 నెంబర్ కి పంపాలన్నారు. ఈ సేవను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జి.డి సీఎంఎస్ సూపర్వైజర్ మణికంఠ రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణత ప్రమాణాలకు లోబడి కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్ ఏ రకం కింట 2,389రూ సాధారణ రకం 2,369రూ ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీలు, గోనె సంచులు, చార్జీలు ఇవ్వబడినట్లు చెప్పారు. నిజాంపట్నం మండలంలో ఇప్పటికే జిపిఎస్ ఆధారిత 40 ట్రాక్టర్లు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ టీ .నాగరాజు, వివిఏ గంగాధర్, డేటా ఎంట్రీ సభ్యుడు గోపికృష్ణ, పాల్గొన్నారు.




## పోరాటయోధుడు మూలాయం సింగ్ యాదవ్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి, సమాజవాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నేతాజీ మూలాయం సింగ్ యాదవ్ జయంతి వేడుకలు శనివారం బాపట్లలో ఘనంగా నిర్వహించారు. సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద తొలుత విలియం బూత్ కళాశాల ప్రిన్సిపాల్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ కేకు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. సమాజ్వాత్ పార్టీ బాపట్ల ఇంచార్జ మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేతాజీ మూలాయం సింగ్ యాదవ్ దేశంలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజా నాయకుడిని కొనియాడారు. సిపిఐ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ములాయం సింగ్ యాదవ్ బహుజనులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాలు సమాజ్వాది పార్టీ నాయకులు గొర్ల ఏడుకొండలు చేయాల శ్రీనివాసరావు కాంద్రు శరత్ కుమార్ కొమ్మనబోయిన ఫణింద్ర దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆవాస్ ప్లాస్ సర్వేలో పేర్లు నమోదు చేయించుకోవాలి: ఎంపిడివో

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రతి లబ్ధిదారుడు ఈనెల 30 వ తేదీ లోపు సర్వే చేయించుకోవాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం బాబాజీ పాలెం లో జరుగుతున్న ఆవాస్ ప్లాస్ సర్వేలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఇల్లు నిర్మించుకోదలచుకున్న వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు అందుతాయన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలో ఉన్న పూరీఇలు, రేకుల షెడ్లు, పెంకుటిల్లు, మరియు ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఈ సర్వేలో నమోదు చేయించుకోదలిసిందిగా ఆమె చెప్పారు. మండలంలో మొత్తం ఉన్న 19 మంది సర్వేలు అనగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేసే మన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లక్ష్మణ్ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవికుమార్, నిజాంపట్నం మండల బీసీ సెల్ అధ్యక్షుడు గాలి రాజు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ

కొమరోలు, మేజర్‌న్యూస్: సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ నిర్వహించి ప్రజలకు మేలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ సత్యం బాధినేనిపల్లి గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన స్వామిత్వ గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి జయరాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమం. ఈ పథకంలో సర్వే స్వామిత్వ అంటే గ్రామ ప్రాంతాలలో గ్రామాల సర్వే, ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీతో మ్యాపింగ్ ఇది గ్రామీణ భారతదేశానికి సమగ్ర నివాస ఆస్తి యాజమాన్య పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్







చేయడం లేదా స్వామిత్వ భారతదేశంలోని పౌరులకు వారి ఆస్తిని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా వారికి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడం. ఇది గ్రామీణ భారతదేశానికి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ధ్రువీకరణ పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలో స్వామిత్వ ద్వారా నిర్వహించిన సర్వేను స్థానిక డిప్యూటీ ఎంపీడీవో స్వామిత్వ కోఆర్డినేట్ అధికారి జెసిహెచ్ చెన్నారావు ఆస్తుల యజమానుల వివరాలను సభలో వివరించగా, అనంతరం సర్పంచ్ జయరాంరెడ్డి అధ్యక్షతన తీర్మానం చేసి, యజమానుల అంగీకారం తీసుకొని, ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాకపోవటంతో స్వామిత్వ సర్వేను ధ్రువీకరించి 197 మందికి వారికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో హమాలికార్మికులుగా పనిచేస్తున్న 120 మంది హమాలికార్మికులకు దర్శి ఎస్ఐ ఎం.మురళి స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మురళి మాట్లాడుతూ హమాలీ కార్మికులు కష్టజీవులని, హమలి కార్మికులు రాత్రి అనక పగలు అనక పనిచేసే శ్రమజీవులని ఆయన అన్నారు. లారీలో వస్తున్న సిమెంటు బస్తాలు, ఇనుప కడ్డీలు లోడింగ్ అన్లోడింగ్ చేస్తుంటారని రాత్రుల సమయంలో చుట్టుపక్కల ప్రాంతాలకు వెళుతుంటారని,అందువల్ల ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేసమయంలో మద్యం సేవించి నడపరాదని, మురళి అన్నారు. జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటంచెట్టి హనుమంతరావు మాట్లాడుతూ హమాలి కార్మికులంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐటియుసి నాయకులు సింగరాకొండ శీను, హమాలీ మేస్త్రులు బీర్జాలశ్రీనివాసరావు, వెంకట్రావు శీను, చెన్నకేశవులు, బిక్షాలు పాల్గొన్నారు.



## బోధనా అంశాలపై కాంప్లెక్స్ సమావేశాలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,పాఠశాలల పరిధిలో చేపట్టే బోధన అంశాల విధివిధానాలను వివరించేందుకు శనివారం మండలంలోని నాలుగు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. బల్లికురవ, వైదన, కొప్పెరపాడు, కొనిదెన, కాంప్లెక్స్‌ల పరిధిలో ఉపాధ్యాయులందరూ ఈ సమావేశాలకు హాజరయ్యారు.పదవ తరగతి విద్యార్థుల కోసం వందరోజుల శిక్షణ కార్యక్రమాలు, డిసెంబర్ నెలలో జరిగే మెగా పేరెంట్స్ మీట్ విధి విధానాలు, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయా పాఠశాలల పరిధిలో భోజన అంశాల మెరుగుపరిచే విధంగా తీసుకుపోయే అంశాలను ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో వివరించారు. విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, కాకాని రమేష్ బాబులు ఈ సమావేశాలలో పాల్గొని బోధన అంశాలను వివరించారు.

## పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుత పంటల్లో చీడ పీడలను గుర్తించి యాజమాన్య పద్ధతులు, నివారణ చర్యలు చేపట్టాలని ప్రకాశం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ పి. సంధ్యారాణి అధ్యక్షతన నవంబర్ మాసానికిగాను వ్యవసాయ శాఖ, వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్తంగా నిర్వహించే శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ అధికారులకు సస్యరక్షణ, సమగ్ర విలువల యాజమాన్యంపై సూచనలు అందించారు. డాక్టర్ పి.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని మండలాల్లో బెట్ట పరిస్థితులు ఏర్పడి నందువల్ల పంటల్లో పోషక, సస్యరక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో సాగుసమస్యలను ముందుగానే గుర్తించి శాస్త్రవేతల ద్వారా నివా రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్ర మంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినే టర్ డాక్టర్ జి.రమేష్, వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## దేశాయిపేటలో మహిళపై దాడి

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం దేశాయిపేట గ్రామంలోని రామమందిరం ఏరియాలో మహిళపై దాడి జరిగిన ఘటన వెలుగు చూసింది. సజ్జ పూర్ణిమ అనే మహిళపై సమీప నివాసి కర్ణ బాబు గత కొంతకాలంగా మాటల దాడి చేస్తూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సజ్జ పూర్ణిమ తమ ఇంటి ముందు చెత్త పెట్టగా, కర్ణ బాబు ఆ చెత్త డబ్బాను తన్ని గొడవకు దిగినట్లు సమాచారం.ఇందులో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, కర్ణ బాబు ఆ మహిళను అవమానకర పదజాలంతో దూషించి కర్రతో దాడి చేసినట్లు తెలుస్తోంది. అడ్డుకోబోయిన ఆమె భర్తపైనా దాడి జరిపినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన మహిళను బంధువులు 108 అంబులెన్స్ ద్వారా చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వెంటనే సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. నిందితుడిపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## బగళాముఖి ఆలయం స్వచ్ఛ ఆంధ్రలో అధికారులు



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మ వారి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా ఆలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ శివకుమార్ రెడ్డి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారు తమ ఉద్యోగులతో వచ్చి ఆలయంలో పొంగలి శాల, ఆలయ పరిసరాలు, కళ్యాణ మండపం వగైరా ప్రదేశాలలో జరిగిన శుద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పొంగళ్లు చేసే ప్రదేశం, భక్తుల భోజనశాల వంటి స్థానాలలో అగ్ని ప్రమాద నివారణ కొరకు సూచనలు చేస్తూ వాటికి అవసరమైన కొన్ని పరికరాలను తాను అందజేస్తానని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి బండ్లమూడి సుజాత, ఎస్సై శ్రీ ఎంవి శివకుమార్, టిడిపి నాయకులు వెంకటపతి రాజు, సాంబమూర్తి రాజు, మండల కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్, తదితరులు నాయకులు,ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారని. ఈవో జి నరసింహామూర్తితెలియపరిచారు.

# ఉపాధి హామీపై మండల వ్యాప్తంగా గ్రామసభలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించారు. సచివాలయ కార్యాలయాల్లో జరిగిన ఈ సభలకు ఎంపీడీవో, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు హాజరై కీలక సూచనలు చేశారు. ఈ గ్రామసభల్లో ప్రధానంగా మూడు అంశాలపై స్పష్టతనిచ్చారు. ఉపాధి హామీ కింద ఉన్న అన్ని జాబ్ కార్డ్ దారులు తప్పనిసరిగా ఈ కేవైసి పూర్తి చేయాలి అని అధికారులు సూచించారు. పెళ్లైన వారిలో భార్య భర్తలకు విడిగా రేషన్ కార్డు ఉంటే కొత్త జాబ్ కార్డులు జారీ



చేయనున్నట్లు తెలిపారు. గ్రామం విడిచి వెళ్లిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా వచ్చిన వారికి పాత గ్రామం నుంచి రద్దు చేసి ఇక్కడ జాబ్‌కార్డ్ ఇచ్చే ప్రక్రియ వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు కల్పించనున్నట్లు తెలిపారు. ఉపాధి పని కోరుకునే వారు ముందుగానే డిమాండ్ ఫారమ్ ఇచ్చితే పనులు కల్పించడం వేగవంతం అవుతుందని అధికారులు చెప్పారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి పనులను ముందుగానే గుర్తించి ప్రతి జాబ్ కార్డు దారికి 100 పని దినాలు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, మేట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కారు ఢీకొని 12 గొర్రెలు మృతి

చీరాల మేజర్‌న్యూస్: కారు ఢీ కొట్టడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాపట్ల జిల్లా చీరాల మండలం విజయనగర కాలనీ వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. వేటపాలెం మండలం రామాపురం బీచ్ నుండి గుంటూరు వెళుతున్న కారు విజయనగర్ కాలనీ వద్ద గొర్రెలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 12 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.మరో ఐదు గొర్రెలకు తీవ్రగాయాలు కాగా పశువైద్యశాలకు తరలించారు. పర్చూరు పొలాల్లో గొర్రెలను మేతకు తీసుకువెళ్లి తిరిగి గవినివారి పాలెం కు గొర్రెలను తోలుకువెళ్ళుతు ఒడగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.సుమారు మూడు లక్షల మేర నష్టం వాటిల్లిందని గొర్రెల కాపారులు తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే బిఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ తెలిపారు. శనివారం మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు గృహ నిర్మాణ అనుమతులు నివేశన స్థలాలు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు వంటి అంశాలు పరిష్కారం కొరకు ప్రజాదర్బార్ నిర్వహించినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులతో చర్చించి వెంటనే పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మద్దిపాడు మండలం టిడిపి నాయకులు రాష్ట్ర పొగాకు సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు, రెబ్బవరపు ప్రభాకర్, మండవ గోపీనాథ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ముచ్చు సుబ్బారావు, మాజీ వైస్ సర్పంచ్ గద్దం రవి, బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువలో పడి విద్యార్థి మృతి

నిజాంపట్నం, మేజర్ న్యూస్:భట్టిప్రోలు డ్రైనేజ్ కాల్వలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన శనివారం కొత్తపాలెం పంచాయతీ నక్షత్ర నగరంల్లో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపాలెం పంచాయతీ సంజీవనగర్, నక్షత్ర నగర్ లో ఉన్న భట్టిప్రోలు డ్రైనేజీ కాలువలో 6వ తరగతి చదువుతున్న ముగ్గరు విద్యార్థులు స్నానానికి వెళ్లారు. ఈ క్రమంలో ముగ్గురు విద్యార్థులు లలో ఇద్దరు విద్యార్థులు ఒడ్డుకు చేరుకున్నారు. అయితే మూడవ విద్యార్థి అయినా నక్షత్ర గ్రామానికి చెందిన వల్లభనేని చైతన్య కనిపించకపోవడంతో ఆందోళన చెందిన ఇరువురి విద్యార్థులు గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఎక్కువ సమయం అవ్వడంతో గ్రామస్తులు వచ్చి చైతన్య కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు చైతన్య కాలవలో కనిపించడంతో కొన ఊపిరితో ఉన్న చైతన్యను వైద్యశాలకు తరలించారు. అక్కడ తుది శ్వాస విడిచారు.

## ఎస్‌టియు మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా అనిల్, నానిబాబు





విట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల శాఖ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో మండల శాఖ అధ్యక్షులుగా అల్లూరు హైస్కూల్ ఉపాధ్యాయులు బి.అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు డి.నానిబాబు, గౌరవ అధ్యక్షులుగా ఈమని సాంబశివరావు, మహిళా కార్యదర్శిగా కె.రజని ఎన్నికైనారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నిక పరిశీలకుగా కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులు గుదారంకయ్య పాల్గొని మండల ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత సాధించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలో మార్పులు చేసి 2009 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయించాలని, ఈ విషయంలో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధ్యాయులను టెట్ ఆందోళన నుండి ఉపశమనం కలిగించాలని కోరారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలు,ఆప్ ల భారం తగ్గించి బోధన సమయాన్ని పూర్తిగా విద్యార్థులకు కేటాయించే విధంగా విద్యాశాఖ అధికారులు సమీక్ష చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇతర కార్యవర్గ సభ్యులుగా గుమ్మడి కాంచనరావు, గాదె రమేష్ బాబు, బత్తుల శ్రీనివాసరావు, కె.శివప్రసాద్, పి.రాజకుమారి, కుంచాల శ్రీనివాసరావు, ఆర్.లక్ష్మీ కుమారి, తాత నారాయణరావు, ఎం.రాజ్యలక్ష్మీ తదితరులు ఎన్నికైనారు.

## పొగాకు ఉత్పత్తి పెరిగితే కష్టాలు తప్పవు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: పొగా కు ఉత్పత్తి పెరిగితే రైతులకు కష్టాలు తప్పవని వెల్లంపల్లి వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ తెలిపారు శనివారం వెల్లంపల్లి వేలం కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం కేంద్రం కార్య నిర్వహణ అధికారి కోవి రామకృష్ణ మాట్లాడుతూ పొగాకు చైనా బ్రెజిల్ దేశాల్లో పొగాకు ఉత్పత్తి బాగా పెరిగిపోయిందని తెలిపారు. రైతులు పంట బోర్డు అనుమతులు మేరకే పండించాలన్నారు. 142 మిలియన్ కేజీలు పొగాకు బోర్డు అనుమతించింది అన్నారు. ఉత్తర ప్రాంతం తేలిక నేలల్లో ఎన్ఎ ల్ఎస్ 35 15 కేజీలు దక్షిణ ప్రాంతంలో ఎల్ఎస్ఎల్ఎస్ 3665 కేజీలు బోర్డు అనుమ తించింది అని తెలిపారు. కొత్త లైసెన్సులు అనుమతించరాదని తెలిపారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందకుండా పొగాకు వేయకూ డదన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి శేషగిరి రావు మండవ గోవిందరాజులు, మండవ శ్రీరామ్మూర్తి నారిపెద్ది వరహాల చౌదరి, బోయ పాటి సురేంద్ర, బోయపాటి వెంకయ్య, రావి ఉమామహేశ్వరరావు, ఎస్‌జిఓ హర్ష, ఐటిసి జిపిఐ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెకుముకి సంబరాల విజేతలు

మార్టూరు, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు పలు పాఠశాలలోని8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించారు. ఈ సంబరాలలో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నుంచి ఐ.దేవాన్షిక, ఎస్వి తరుణ్ తేజ రెడ్డి, పి.విష్ణులాస్య, శ్రీ అరవింద స్కూల్ నుంచి జె.సాయివేదాంత్, ఎస్.గోపి శశాంక్, బి.జగదీష్‌లు, వాసవి విద్యానికేతన్ నుంచి కె.హర్షప్రణీత్, జి.ఫ్లోరెన్స్, కె.శ్రీవిద్యలు, కమలా కాన్సెప్ట్ స్కూల్ నుంచి ఎస్‌కె మహమ్మద్ అజ్మల్, ఏ అనుసాత్విక్, ఈ షైసిహదాస్, ఓంసాయివికాస్ విద్యానికేతన్ నుంచి వి.మల్లికార్జున, ఆర్.నందన్, వి.రేవంత్ కుమార్‌లు, శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ నుంచి ఐ.హిమకీర్తన్, ఎం.అమర్నాథ్ రెడ్డి, ఆర్.ప్రణీత్ రెడ్డిలు, శ్రీ సాయి చైతన్య హైస్కూల్ నుంచి బి.ఐశ్వర్య, జి.శివారెడ్డి, షేక్ ఆఫియా, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుంచి కె.కాసింబి, ఏ శ్రీవిద్య, ఐ గౌతమి లు విజేతలుగా నిలిచారని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ బి.శరత్, ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వరరావు, ఓబీనబోయిన రామాంజనేయులు, పి.పుల్లయ్య, ఎండి బాబు, కే.మల్లికార్జున, వై.చలమయ్య, టి.నాగేశ్వరరావు, బి.సురేంద్ర, ఆర్.వెంకటేశ్వర్లు, బి.సుబ్బారావు, చీదాకిషోర్ కుమార్, శశిధర్, సాయికృష్ణ, శంకర్ రెడ్డి, కాసిం తదితరులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కూనం వెంకట సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి 14వ వర్ధంతి, వారి కుమారుడు మాజీ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ నెల 23వ తేదీ మండలంలోని బద్దిపూడి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త కూనం రాఘవరెడ్డి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 15 మంది డాక్టర్లు పాల్గొంటారు. మండల పరిధిలోని ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. అనంతరం ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.




## లేబర్ కోడ్లు అమలుపై సిఐటియు నిరసన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం అమలుచేయనున్న నాలుగు లేబర్ కోడ్లు అమలుపై సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన సిఎస్ పురంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వలన కార్మికుల కుటుంబాలకు ఇబ్బందులు గురిచేసి పెట్టుబడిదారులకు లబ్ది చేకూరుతుందని ప్రస్తుతం అమలులో ఉన్న లేబర్ చట్టాల వలన కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను కాలరాసి కొత్తచట్టాలు తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులు గురిచేసే నాలుగు లేబర్ కోడ్లు అమలును కేంద్రప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలిపి జిఓ కాపీలను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ ఊసా రాజ్యలక్ష్మి, యస్.తిరుపతిరెడ్డి, యేసురత్నం, జాకబ్, రామయ్య, నర్సింహులు, కొండలరావు తదితరులు ఉన్నారు.



## కెఎస్ఎస్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల నందనవనం గ్రామపంచాయతీలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కెఎస్ఎస్ సభ్యులు అందరూ కలిసి సమన్వయంతో ప్రతి 60 మంది ఓటర్లను సర్వే నిర్వహించి ఎవరికి ఏ పథకాలు వర్తిస్తాయో గుర్తించి వారికి పథకాలు అందే విధంగా కెఎస్ఎస్ సభ్యులు పనిచేయాలని అన్నారు. కేఎస్ఎస్ అంటే కుటుంబ సాధికారిక సర్వే రథసారథులు రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలంటే మీరందరూ బాధ్యతగా పనిచేయాలని ఉన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహా రెడ్డి, కెఎస్ఎస్ సభ్యులను ప్రత్యేకంగా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు చేయకుండా మనం అందరం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా పనిచేయాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 19 అండర్ 14 బాలికల శిక్షణ ముగించారు. అండర్ 19 బాలికలు సింగరాయకొండలో 23వ తేదీ నుండి ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. అండర్ 14 జిల్లా టీం బాలికలు తిరుపతి దగ్గర కలికిరి గ్రామంలో ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు శిక్షణ ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకరరావు మాట్లాడుతూ ఉన్నతంగా శిక్షణ పొందిన రెండు జట్లు రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీడీలు మాధవి లత, విజయ్ కుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ జమళ్ళమూడి రవి క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందాలి: ఎస్టీఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలో ఉపాధి గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాబ్ కార్డు అప్లై చేసుకు ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు కుల మత ప్రాంత రాజకీయ భేదం లేకుండా అందరికీ అందాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నదని మన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మన నియోజకవర్గానికి రావలసిన నిధులను తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రత్యేక మార్క్ తేవాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, యల్నాటి బలరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

## క్లస్టర్ సమావేశాలను సద్వినియోగం చేసుకోండి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న క్లస్టర్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు ఎన్.మధుసూదన్‌రెడ్డి, సీవీ రమణారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని పిటికాయగుల్ల, గలిజెరుగుళ్ల, స్థానిక బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన క్లస్టర్ సమావేశాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్, ఎస్ఏ- 1 మార్కుల నమోదు, తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ల చైర్మన్లు కృష్ణారెడ్డి, భాస్కర్ రావు, శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భిక్షదాతలకు మాలధారణ స్వాముల అభినందనలు




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవింద మాలధారణ స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన పత్తిపాటి రంగాచారి, నాగేశ్వరమ్మ దంపతులు కుమారుడు రవికుమార్ శనివారం బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా పీఠం గురుస్వాములు బిక్షదాత రంగాచారి కుటుంబసభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, బిక్షదాతలు, స్థానికులు ఉన్నారు.

## తగాదా విషయంలో ఇద్దరు అరెస్ట్: ఎస్ఐ

కొమరోలు,మేజర్‌న్యూస్:మండల పరిధిలోని గోనెపల్లిలో తగాదా విషయంలో తప్పించుకు తిరుగుతున్న ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన శనివారం నాడు చోటు చేసుకుంది. ఎస్సై జె.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం గోనెపల్లి గ్రామంలో జూలై మాసంలో ఇరువర్గాలు గొడవ పడి దాడి చేసుకున్న సంఘటనలో కేసు నమోదు చేసి గతంలో 9మందిని అరెస్టు చేయడం జరిగిందని మరో ఇద్దరైనా పెద్దినేని శేఖర్, పెద్దినేని రమేష్ వ్యక్తులను నేడు అదుపులోకి తీసుకొని గిద్దలూరు కోర్టులో హాజరు పరిచినట్లు తెలియజేశారు.

# వీఆర్‌పురంలో ఉపాధి హామీ గ్రామసభ




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్:మండల పరిధిలోని వీర రామాపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆలా శాంతి కుమారి శివ పాల్గొని అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ మాట్లాడుతూ కొత్తగా జాబ్ కార్డ్ కావలిసిన వారు అప్లికేషన్ పెట్టుకుంటే త్వరలో జాబ్ కార్డ్ మంజూరు చేస్తారన్నారు. ఈ గ్రామంలో చనిపోయిన వారి జాబ్ కార్డ్‌లు తొలగించటం జరిగిందని అదేవిధంగా ఈకేవైసి చేయించుకొని వారి జాబ్ కార్డ్‌లు తొలగించటం జరిగిందని తెలిపారు. ఈకేవైసి చేయించు కొనక జాబ్ కార్డ్ రద్దయితే వారికి మరొక అవకాశం కల్పించడం జరిగిందని వారు మరలా నూతనంగా అప్లికేషన్ పెట్టుకుంటే జాబ్ కార్డ్ ఇస్తామని చెప్పారు. గ్రామంలో ఐదుగురికి కాలనీలు(ఇల్లు) శాంక్షన్ అయినాయని వారందరికీ జాబ్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి మీకేమైనా సందేహాలు సమస్యలు ఉంటే తెలియజేయాలని సభను కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ, శ్యామ్, గ్రామ ఫీల్ ఆసిస్టెంట్ మాదాల మల్లికార్జున, పంచాయితీ కార్యదర్శి రాజేష్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుటూరి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కనమర్లపూడి వెంకట నారాయణ, కొండెపొగు రాబర్ట్, మోషే, దూదేకుల ఇమ్మయ, గోన నాగయ్య, కాంతారావు గుంటూరి ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడిగిన ప్రతి వారికి పని కల్పిస్తాం

**గ్రామసభల్లో వచ్చిన ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు**

**ఎన్జీపాడు గ్రామసభలో డ్వామా పిడి జోసఫ్‌కుమార్**




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శని వారం ప్రకాశం జిల్లాలో చేపట్టిన గ్రామ పంచా యతీల్లో ఉపాధి హామీ కార్మికుల పలు సమస్యలను పరిష్కరించబడినట్లు జిల్లా నీటి యాజ మాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్ తెలియజేశారు. నాగులుప్పల పాడు పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో పిడి జోషఫ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పలు విషయాలు మాట్లాడారు. జిల్లాలోని 729 గ్రామ పంచాయతీలలో కూడా నేడు గ్రామ సభలు నిర్వహించబడ్డాయి. ఈ గ్రామ సభలో ఇటీవల ఈ-కెవైసి సమస్యల కారణంగా రద్దు, తొలగింపు అయిన కార్డులను మళ్లీ పరిశీలించి, అర్హులైన వారికి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అలాగే, కొత్త జాబ్ కార్డ్స్ అవసరమైన వారు తమ వివరాలను గ్రామ సభలోనే పంచాయతీ కార్యదర్శికి సమర్పిం చవలసిందిగా సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కోరేవారు కూడా ఈ గ్రామ సభలో పని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో నిర్వహించిన గ్రామ సభల్లో 9534 కుటుంబాలు వారు కొత్త జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా తొలగించబడిన 39,677 జాబ్ కార్డులకు సంబంధించిన సరైన కారణాలను గ్రామ సభల ద్వారా గుర్తించి, ఆ వివరాలను సభలో ప్రజలకు చదివి వినిపించి, అనంతరం సంబంధిత సమాచారాన్ని మొబైల్ అప్లికేషన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలియజేశారు.

## ఆర్పీ మోసం చేసిందని ఫిర్యాదు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని కేశవస్వామి పేట పరిధిలో నివాసం ఉండే పలు స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులను ఆప్రాంత మెప్మా రిసోర్సు పర్సన్ కొల్లాబత్తిన దివ్య శాంతి మోసం చేసిందని కేశవస్వామి పేటకు చెందిన పలువురు డ్వాక్రా గ్రూపు మహిళలు శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 14 గ్రూపులకు చెందిన మహిళలకు దివ్య శాంతి ఆర్పీగా వ్యవహరిస్తున్నారని వివరించారు. ఒక్కో గ్రూపులో పలువురు సభ్యులకు సంబంధించిన రుణాలను ఆమె వ్యక్తిగతంగా వాడుకున్నారని తెలిపారు. ఈవిషయంపై గతంలో తాము మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. తాను తీసుకున్న డబ్బులు తిరిగి బ్యాంకులకు చెల్లిస్తానని ప్రాజెక్టు డైరెక్టర్ సమక్షంలో నాడు ఆర్పీ ఒప్పుకొని, లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారని తెలిపారు. సుమారు ఎనిమిది నెలలు గడిచినా ఆమె వివిధ గ్రూపుల నుంచి తీసుకున్న రుణాలు బ్యాంకులకు తిరిగి చెల్లించలేదని తెలిపారు. బ్యాంకుల నుంచి తమకు నోటీసులు వస్తున్నాయని, తాము తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తు న్నారని తెలిపారు. ఈవిషయాన్ని మెప్మా పీడి దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన ఆర్పీ దివ్య శాంతికి వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. ఆర్పీ మీద చర్యలు తీసుకోని ఆమె తమ పరిధిలో తీసుకున్న బ్యాంకు రుణం, వడ్డీ ఆమె చేత తిరిగి కట్టే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. పేద మహిళలమైన తమకు న్యాయం చేయాలని కోరారు.

## వైకాపా కోటి సంతకాల సేకరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో పెదప ట్టపుపాలెంలో కోటి సంతకాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, పెదపట్టపుపాలెం మాజీ సర్పంచ్ ఆవల జయరామ్, వై.కా.పా నాయకులు పుల్లా హరిబాబు, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, మండల వాలంటరీ వింగ్ అధ్యక్షుడు ఆవల రాంబాబు పార్టీ అధ్యక్షుడు ఆవుల చిన్న సోమయ్య, చిన్ని గోవిందు, ఆవల అనిల్, కే.ముత్యాలు, చిన్ని శ్రీను, టి.శ్రీను, టి ప్రసాద్, ఆవల తిరుపతి, వి.వెంకటేశ్వర్లు, ఏ.విజయ్ కుమారి, వాయిల శాంతమ్మ, ఆవల భవ్య, వాయిల రమణయ్య, చిన్నిగోవింద్ స్వామి, వాయిల రామయ్య, వాయిల వెంకటేశ్వర్లు, పామంచి తిరుపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## నత్తనడకన సాగిన మండల సర్వసభ్య సమావేశం

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : శనివారం తలపెట్టిన మండల సర్వసభ్య సమావేశం మొదట ఆగి తరువాత సమావేశం జరిగింది ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. మండలంలోని సమస్యలపై అజెండా ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నప్పటికీ సుమారు ఒంటి గంట వరకు ఎంపీటీసీలు కానీ సర్పంచులు కానీ హాజరు కాలేదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబుకు విషయాన్ని చేరవేశారు విషయం తెలుసుకున్న తేలప్రోలు రమేష్ బాబు రంగంలోకి దిగి కోరం కు కావాల్సిన కనీస ఎంపీటీసీ లను ఫోన్ ద్వారా పిలిపించినట్లు తెలిసింది కోరం కు సరిపడా సభ్యులు హాజరు కావడంతో కార్యక్రమాన్ని ఎంపీపీ యూనిబర్ల యలమంద అధ్యక్షతన అధికారులు "మమ" అనిపించారు ఎంపీటీసీలకు సుమారు రెండు సంవత్సరాల నుండి జీతభత్యాలు రానందుకు సమావేశానికి వచ్చేందుకు ఎంపీటీసీ సభ్యులు విముఖత చూపినట్టు తెలిసింది

## హెల్మెట్ పై అవగాహనకు నడుం బిగించిన పోలీసులు




సంతమాగులూరు మేజర్ న్యూస్:హెల్మెట్ ధరిం చడంపై ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించేందుకు సంతమా గులూరు పోలీసులు చేపట్టిన "స్పెషల్ డ్రైవ్" ఉత్తమ ఫలితాలను ఇస్తోంది గత మూడు రోజులుగా ఎస్సై మేదరమెట్ల పట్టాభి రామయ్య ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన పెంచేందుకు నడుంబిగించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సంత మాగులూరు సిఐ కె వెంకటరావు పర్యవేక్షణ నిర్వహించారు.

# నేరప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల : రౌడీ షీటర్లు, పాత నేరస్తులు తమ నేరప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి చట్టాన్ని అమలు చేయడానికి కూడా వెనుకాడ బోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లకు, పాత నేరస్తులకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రస్తుత చట్టాల గురించి వివరించి, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల ప్రస్తుత జీవన విధానం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారా? లేదా? వంటి విషయాలపై ఆరాతీయడం జరిగిందని తెలిపారు. గతంలో క్షణికావేశంలో నేరాలకు పాల్పడి, శిక్షలకు గురై అమూల్యమైన జీవితాలను పాడు చేసుకున్న అనేకమంది వారి నేరప్రవృత్తిని విడనాడి సత్ప్ర వర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, పాల్పడే అవకాశం ఉన్న వారికి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతలను అదుపులో ఉంచి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమన్నారు.



## మృతుడి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ ఆనుములపేటకు చెందిన బొడ్డు మోహనరావు ఇటీవల సర్వీస్ వైర్ తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని భార్య బొడ్డు మాధవికి ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చెక్కు, తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి నుంచి అదనంగా రూ.5 లక్షల చెక్కును అందజేశారు. మొత్తం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైనా ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాలకొండయ్య హామీ ఇచ్చారు. వెంటనే స్పందించి సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి బీసీ అధ్యక్షుడు వెంగిళ భరత్ బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోగిపర్తి బాలకృష్ణ కూటమి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## అండర్ 17 బాల బాలికల ఫెన్సింగ్ టోర్నమెంట్ ఎంపికైన విద్యార్థులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 24 25 26 తేదీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమ సఖినేటిపల్లి మండలంలో జాన సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ పాఠశాల హాలో 69వ ఆంధ్రప్రదేశ్ జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 17 పాల బాలికల ఫెన్సింగ్ టోర్నమెంట్ కు బాపట్ల విద్యా ర్థులు తేజ మణికంఠ కె విషిత ఎస్ కిరణేశ్వర్ రెడ్డి ఏం తింగ్ టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని ఈ టోర్నమెంట్లో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపిక కాబడతారని కోచ్ శనివారం ఆర్ నాగ చిరంజీవి తెలిపారు. విద్యార్థులను డిఎస్‌డిఓ శ్రీనివాసరావు అభినందించారు.

## 108 వాహనాల్లో పైలెట్ ఉద్యోగాలకు ఆహ్వానం




సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లాలో 108 వాహనాల్లో పైలట్ పోస్ట్ లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు బాపట్ల జిల్లా మేనేజర్ పి.బాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పైలట్ పోస్ట్ కు 10th పాస్, హెవీ లైసెన్స్, ట్రాన్స్పోర్ట్ లేదా బ్యాడ్జ్ అర్హతలు కలిగి ఉండాలని,అర్హులైన అభ్యర్థులు నవంబర్ 24వ తేది(సోమ వారం) సాయం త్రం లోపు చీరాల ప్రభుత్వ ఆసుపత్రి లోని 108 కార్యాలయంలో ధరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. ఈ పోస్ట్ లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ ఫోన్ నెంబర్ లకు 8309530078, 9581253538 సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చనితెలిపారు.



## స్కూల్స్ గేమ్స్ పోటీలలో హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలలో శుక్రవారం ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయ ముందు జరిగిన పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు హెచ్ ఎం తులసి ప్రభ తెలిపారు. టి.రిషిత ప్రియా జావలిన్ మొదటి స్థానం, బి.ప్రవల్లిక హై జంపు మొదటి స్థానం, సిహెచ్, రక్షణ కీర్తి 400 మీటర్లహార్డిల్స్ ద్వితీయ స్థానం, కె.నందిని 400మీ. మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవడం జరిగింది అని తెలిపారు. రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ కాబడిన విద్యార్థులు ఈనెల 24 నుండి బాపట్ల జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ లో ప్రతిభాను పరిచిన కనపరిచిన వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్‌లో దీక్షారంభ శుభ్రత



బాపట్ల, మేజర్‌న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బాపట్లకు చెందిన బి.టెక్ ఫుడ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం (ఫ్రెషర్స్) విద్యార్థులు శనివారం దీక్షా రంభ కార్యక్రమం సందర్భంగా సూర్య లంక బీచ్‌ను సందర్శించారు. ఈ సంద ర్భనలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (NSS) ఆధ్వ ర్యంలో బీచ్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిం చారవిద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డా. ఈ. గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలిపారు. బీచ్‌లో ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరిపారేసి శుభ్రతపై ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డా. ఈ. గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం.ఎల్. లావణ్య, టీచింగ్ అసిస్టెంట్ డా. వై. దిలీప్‌సేన్, టీచింగ్ అసోసియేట్ సమన్వయం చేశారు. అధ్యాపకులు విద్యార్థులతో కలిసి బీచ్ శుభ్రతలో చురుకుగా పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ క్యాంపు ప్రారంభించిన ఎంఈఓ

దర్శి, మేజర్‌న్యూస్: చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ హ్యాండ్ బాల్ అండర్ 14 బాలుర క్యాంపును వారం రోజుల పాటు నిర్వహించుచున్నారు. ఈ క్యాంపును ఎంఈఓ రమాదేవి శనివారం ప్రారంభించారు. ఈమె మా ట్లాడుతూ మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసే విధంగా ఈ క్యాంప్‌ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురుప్రసాద్, పిడి వి.ఆంజనేయులు విద్యా కమిటీ చైర్మన్ పి.బాలనరసింహులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


## చైన్‌స్నాచర్‌కు రిమాండ్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో చైన్స్ మ్యాచ్కు పాల్పడినటువంటి నింది తుడుకు జిల్లా కోర్టు శనివారం రిమాం డ్నువిధించింది. మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య తెలిపిన వివరాల ప్రకారం మం డల పరిధిలోని బూరెపల్లి పునరావస కాలనీలో అచ్చి వినోద్ బురేపల్లి గ్రామానికి చెందిన రావిపాటి వెంకటరత్నం మెడలో గొలుసు లాక్కొ ని పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు సీసీ కెమెరా సాంకేతిక నైపుణ్యంతో చాకచక్యంగా వ్యవహ రించి శనివారం ఉదయం 11 గంటలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు అరెస్టు చేసిన సమయంలో నిందితుని వద్ద మూడు సవర్ల బంగారు గొలుసు తో పాటు అతని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు నిందితుడిని కోర్టులో హాజరు పరచగా సదరు ముద్దాయికి కోర్టు 15 రోజులు పాటు రిమాండ్ విధించింది. నిందితుడిని నిందితుడిని అదుపులోకి తీసుకోవ టానికి చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఎస్ఐ వెంకట సూర్య అభినందించారు.



## అట్టహాసంగా టిడిపి ప్రమాణ స్వీకారం

చీమకుర్తి, మేజరన్యూస్:చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం చీమకుర్తి పట్టణ క్లస్టర్,యూనిట్, బూత్, వార్డు, అనుబంధ సంఘాల అయినటువంటి తెలుగు యువత, తెలుగు రైతు, తెలుగు మహిళ,బీసీ ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ,టీడీపీ , సాంస్కృతిక విభాగం, అంగన్వాడీ, ఆర్.ఎం.పి., వాణిజ్య విభాగం ప్రమాణ స్వీకారం మరియు సీనియర్ నాయకులకు గౌరవ సన్మాన కార్యక్రమం , పట్టణ కార్యవర్గ సమావేశం తెలుగుదేశం



పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి అడక స్వాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య,ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్,క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, కార్యదర్శి అవనిగడ్డ శేషయ్య,యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రామబ్రహ్మం, జానీ, రావిపాటి శ్రీనివాసరావు, కందిమళ్ల గంగాధర్, గొల్లపూడి కోటేశ్వరావు , గొల్లపూడి సుబ్బారావు, ఈర్ల నారాయణ, మూలే పాపిరెడ్డి, సిద్ద సుధాకర్,గంగుల శివపార్వతి, రఫీ, కట్టా రమణయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కరేడు విద్యార్థి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అప్పాడి దిలీప్ అండర్-17 డిస్కస్ త్రోలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు పి.శ్రీని వాసులు శని వారం తెలిపారు. ఈ నెల 21న ప్రకాశం జిల్లా ఒంగోలు నవో దయ స్కూల్ నందు జరిగిన ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ అండర్-17 డిస్కస్ త్రోలో ఎంపికైనాడు. ఈ నెల 24, 25 తేదీల్లో వినుకొండ లయోలా కాలేజీలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన విద్యార్థికి ఉపాధ్యా యులు, పాఠశాల చైర్మన్ బాలేశ్వరరావు, తల్లిదండ్రులు అభినందించారు.

## మద్దతు ధరతో ధాన్యం సేకరించడానికి సిద్ధం: కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల : ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం కొనుగోలుపై శనివారం స్థానిక కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. మద్దతు ధరతో ధాన్యం సేకరించడానికి బాపట్ల జిల్లా రంగం సిద్ధం చేశామని కలెక్టర్ అన్నారు. గ్రేడ్-ఏ క్వింటా రకం ధాన్యం ధర రూ.2,389లు కాగా, సాధారణ రకం ధాన్యానికి క్వింటా రూ.2,369 లుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ.69లు ధర పెరిగిందన్నారు. జిల్లాలో రెండు లక్షల 91 వేల 109 ఎకరాలలో ఒక లక్ష 66 వేల 553 మంది రైతులు వరి పంటను సాగు చేశారన్నారు. రైతుల సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్: 1967, జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్: 77028 06804లి అందుబా టులో ఉంచామన్నారు. రైతులు ఈ విషయా లను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.